వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 30, అక్టోబర్, 2022
16 పేజీలు



## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

16లో..

# దొంగల దెబ్బకు బిల్ట్ ఖాళీ



మంగపేట, ప్రభాతవార్త

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీలో కోట్లాది రూపాయల విలువైన సోమ్ము దొంగల పాలవుతుంది. బిల్ట్‌ను కాపాడుతామని నడుంబిగించిన కొందరు కార్మికులు కాసులకు కక్కుర్తిపడి బిల్ట్ నుండి ఎత్తుకెళ్ళుతున్న సామానులతో దొరికిన దొంగలను డబ్బుల కోసం, వారు పోసే మద్యం విడిచి పెడుతున్నారు. దీనికి నిదర్శనమే బిల్ట్‌లో గత 4రోజుల క్రితం అత్యంత విలువగల సుమారు 15కోట్ల విలువగల టీజీని దొంగలు చాకచక్యంగా పగుల కొట్టి ధ్వంసం చేశారు.





- 15కోట్లు విలువైన టీజీ పగుల కొట్టిన దొంగలు
- కంచే చేనును మేసిన సామెతలా బిల్ట్ ఉద్యోగులు
- నిత్యం బిల్ట్‌లో వందలాది మంది దొంగలు
- కోట్లాది విలువైన వస్తువులను వేలల్లో అమ్మకం
- కేసులు పెడుతున్నా లెక్క చేయని దొంగలు
- దొంగలకు బాసటగా కొందరు ప్రబుద్ధులు

2 లో..

## పంచాయతీరాజ్ కార్యాలయానికి దిక్కెవరు




2 లో..

- నెలల తరబడి విధులకు డుమ్మా కొడుతున్న సిబ్బంది
- అధికారులు పనుల పర్యవేక్షణలో – సిబ్బంది ఇళ్లల్లో
- పట్టించుకునే నాథుడేవరు?

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

పట్టణంతో పాటు పల్లె ప్రాంతాల రోడ్ల నిర్మాణం కోసం పనులు చేయించే పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయం రెండు సబ్ డివిజన్లకు గాను నర్సంపేటలో ఉంది. నర్సంపేట చెన్నారావుపేట డివిజన్లకు కలిపి ఈ కార్యాలయంలో సిబ్బంది అధికారులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ఇట్టి కార్యాలయం దిక్కు దెశ లేని దివానంలా కొన్ని నెలలుగా దీన స్థితిలో ఉంది.

## క్రీడా పోటీలకు ముందస్తు ఏర్పాట్లు
# సమర్ధవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్,ప్రభాతవార్త:

జిల్లాలో నవంబర్ 1 నుండి 4 వరకు నిర్వహించనున్న మొదటి రాష్ట్రస్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ క్రీడా పోటీలకు అన్ని ముందస్తు ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు.



16లో..

## అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

- గుంతలమయమైన రోడ్లను పట్టించుకోరు
- రోడ్లపై కానరాని ప్రమాద సూచికలు



శనివారం ప్రమదానికి గుర్రైన కారు

కేసముద్రం, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి ఉన్న బైపాస్ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా గుంతలమయంగా మారి ఉండగా తాజాగా అభివృద్ధి పనులు చేపట్టిన అధికారులు ఈ రహదారిపై ప్రమాదాల నివారణకు సరైన చర్యలు తీసుకోలేకపోయారు.

2 లో..

# దొంగల దెబ్బకు బిల్ట్ ఖాళీ

(మొదటి పేజీ తరువాయి..)

మరి బిల్ట్‌ను కాపాడుతామని నడుంబిగించిన కార్మికులు ఎటుపోతున్నారు. దొంగలను ఎందుకు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్మికులకు లక్షలాధి రూపాయలు జీతాలు యాజమాన్యం ఇవ్వాల్సి ఉండగా దానిని మరచిన కొందరు కాపలా కార్మికులు దొంగలకు సహకరిస్తూ నేడు వచ్చే వంద రూపాయల గురించి ఆలోచన చేస్తున్నారు.

బిల్ట్‌లో పరిస్థితి కంచే చేనును మేసిన చందంగా తయారైంది. బిల్ట్ సమస్య కోర్టులో ఉంది దీనిని మరచిన కొందరు కార్మికులు కూర్చున్న కొమ్మను నరుక్కుంటున్నారు. గత 4రోజుల క్రితం బిల్ట్‌లో సుమారు 15కోట్ల విలువ గల టీజీని దొంగలు పగుల కొట్టారు నిత్యం బిల్ట్‌లో పట్ట పగలే సుమారు వంద మంది వరకు దొంగలు తిరుగుతూ ఉన్న సామాన్లను ఒక్క చోట చేర్చి నేరుగా వాహనాల్లో తరలిస్తున్నారు. అనేక సార్లు పోలీసులు పట్టుకుని కేసులు పెట్టినా వారు డోంట్ కేర్ అంటున్నారు. ఈదొంగలకు కొందరు ప్రభుద్దులు బాసటగా నిలుస్తున్నారు.

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన బిల్ట్ ఫ్యాక్టరీ నేడు దొంగలకు అడ్డాగా మారి వెలవెల పోతుంది. కమలాపురం బిల్ట్ 2014లో మూత పడింది ఇది దొంగలకు వరంగా మారింది. చాలా మంది వ్యవసాయ కూలీలు సైతం దొంగలుగా మారుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్ళితే రూపాయలు 3వందలు వస్తున్నాయని ఒక గంట బిల్ట్‌లోకి వెళ్ళితే 2వేలకు పైగా డబ్బులు వస్తున్నాయని తెలుపుతున్నారు. అంటే బిల్ట్‌లో దొంగతనం ఎంత విచ్చలవిడిగా జరుగుతుందో అర్థమవుతుంది, మార్కెట్‌లో రాగి, ఇత్తడి, సిల్వర్, బ్రాస్, ఇనుము, మోటర్‌లకు ఎక్కువగా డిమాండ్ ఉండటంతో దొంగలు వాటినే టార్గెట్ చేస్తున్నారు. ఏడిపార్ట్‌మెంట్‌లో ఉన్నా, వాటి విలువ ఎంతైనా వీరు పట్టించుకోరు. ఎక్కడ ఉన్నా వాటిని పగుల కొట్టి ఎత్తుకెళ్ళుతున్నారు. గత 4రోజుల క్రితం బిల్ట్‌లో ఉన్న టీజీని పగుల కొట్టారు దీని విలువ సుమారు 15కోట్ల వరకు ఉండవచ్చని ఆడిపార్ట్‌మెంట్‌లో పని చేసిన కొందరు సీనియర్ కార్మికులు తెలుపుతున్నారు. దీనిని పగుల కొట్టి ఎత్తుకు పోవడం అంత తేలిక కాదని దీనిని పగుల గొట్టాలంటే ఆటీజీ గురించి పూర్తిగా తెలిసిన కార్మికులే దీనికి సహకకరిస్తున్నారని కొందరు కార్మికులు తెలుపుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బిల్ట్‌లో దొంగతనాలు ఎంతో రహస్యంగా జరిగేవి నేడు బాహాటంగానే జరుగుతున్నాయి. పగలు విలువైన వస్తువులను ఒక్కచోట చేర్చి వాటిని రాత్రి సమయంలో ఇతర ప్రాంతాల ను ండి వచ్చిన వాహనాలల్లో రహస్యంగా తరలించే వారు. ఇప్పుడు నిత్యం వంద మందికి పైగా దొంగలు పట్ట పగలే బిల్ట్‌లో ఉన్న సామాన్లను వాహనాల్లో వేసుకుని దర్జాగా వెళ్ళుతున్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే వస్తువులు వారు వేలల్లో బయట వ్యక్తులకు అమ్ముతున్నారు. ఇంత జరుగుతుంటే దీనిని ఏవిధంగానైనా అరికట్టాలని కొందరు కార్మికులు కంకణం కట్టుకుని ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని ఇక బిల్ట్ నుండి ఒక్క బోల్ట్ కూడా బయటకు వెళ్ళనీయమని శబధం చేయడంతో కార్మికుల్లో ధైర్యం వచ్చింది. వారు చేసిన శబధం అయితే ఇది ఎన్నో రోజులు నిలబడలేదు డబ్బులకు, మందుకి దాసోహం అయ్యింది. వారు కొత్తలో అంకుశం సినిమాలో హీరో రాజశేఖర్‌లా వ్యవహరించారు. దొంగలను పట్టుకుని వారిని బెదిరించి కేసులు పెడతామని హెచ్చరించిన సందర్భాలూ ఉన్నాయి. ఎత్తుకెళ్ళుతున్న సామాన్లను ఒక్క చోట చేర్చేవారు. తర్వాత వారు పోపించిన మందుకు, డబ్బులకు వారు కూడా దాసోహం అన్నారు. రాత్రి వేళల్లో ఆసామాన్లను దొంగలు ఎత్తుకెళ్ళేవారు. కొందరు కార్మికులు దొంగలను పట్టుకుని బెదిరిస్తే కాపలాగా ఉన్న కార్మికులే మేము డబ్బులు ఇస్తున్నామని వారు డబ్బులు తీసుకుని దొంగలను, వస్తువులను విడిచి పెడుతున్నారని దొంగలు, కార్మికులు తెలుపుతున్నారు. ఈవిషయం కార్మికులకు అందరికీ తెలిసిందే. బిల్ట్ కాలనీలో అయితే క్వార్టర్స్ లో తాళాలు పగులగొట్టి ఇంట్లో సామానులను ఎత్తు కెళ్ళుతున్నారు. చివరకు మెస్‌డోర్‌లను కూడా విడిచి పెట్టడం లేదు. కొందరు కార్మికులు ఈరోజు గురించి చూస్తున్నారే కానీ రేపటి రోజును గురించి ఆలోచన చేయడం లేదు. ఒక్కో కార్మికుడికి లక్షల్లో జీతాలు రావాల్సి ఉండగా వాటి గురించి ఆలోచన చేయకుండా నేడు దొంగలు ఇచ్చే వెయ్యి, ఐదు వందల గురించి ఆలోచిస్తున్నారు. చాలా మంది కార్మికుల ఇళ్ళల్లో బిల్ట్‌కు సామానులు ఉన్నాయని బిల్ట్‌లో దొంగతనాలు చేసే వారు చెప్తున్నారు. బిల్ట్ కార్మికులు వారు కూర్చున్న కొమ్మను వారే నరుక్కుంటున్నారన్న విషయాన్ని మర్చి పోయారు. బిల్ట్‌లో కొందరు సెక్యురిటీ గార్డులు వాళ్లే బిల్ట్ వస్తువులను తీసుకువెళ్ళుతున్నారని కార్మికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా కార్మికులు కళ్ళు తెరవాలని దొంగలు ఇచ్చే వెయ్యికి, 5వందలకు ఆశపడితే వారు జీవితంలో చాలా కోల్పోవాల్సి వస్తుంది, కార్మికులంతా ఆలోచన చేయాల్సిన సమయం వచ్చింది.





# పంచాయతీరాజ్ కార్యాలయానికి దిక్కెవరు

(మొదటి పేజీ తరువాయి..)

నిత్యం కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహించాల్సిన సిబ్బంది కొన్ని నెలల పాటు ఇళ్లల్లోనే ఉంటూ ఎంచక్కా నెల నెల జీతాలు మాత్రం పొందుతున్నారు. ప్రజలు ఇతర అధికారులు చూడటం కోసం ఓ ప్రైవేటు వ్యక్తిని పనుల్లో పెట్టుకున్నారు. ఆ వ్యక్తి ఉదయం వచ్చి కార్యాలయం తాళం తీసి తిరిగి సాయంత్రం ఊడ్చి పోతుంటారు. ఈ తతంగం కొన్ని నెలలుగా గడుస్తున్నప్పటికి పై అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ కార్యాలయంలో ఇద్దరు అటేండర్లు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు జెటివోలతో పాటు సంబందిత మండలాలకు చెందిన ఎఇలు, డీలు విధులు నిర్వహిస్తుంటారు. అయితే ఎఇలు, డీఈలు మాత్రం ఎప్పుడు వాకాబు చేసినా ఫీల్డ్‌లో ఉన్నామంటూ, పనుల పర్యవేక్షణలో ఉంటామంటూ సమాధానాలు చెబుతుంటారు. కార్యాలయంలో విదులు నిర్వర్తించాల్సిన సిబ్బంది రాకపోవడంతో కనీసం గదులను శుభ్రం చేయకపోవడంతో దుమ్ము దూళి కట్టి ఉన్నాయి. ఎక్కడ వేసిన రికార్డులు అక్కడే పడి ఉండటం కనిపించింది. ఎఇ, డిఇలు సైతం ఉదయం కార్యాలయానికి వచ్చి రోజు వారి రిజిస్టర్‌లో సంతకం చేసి ఫీల్డ్‌కు పోవాల్సి ఉంటుంది. సంబంధిత డీఈలు సిబ్బంది విధుల పట్ల పర్యవేక్షణ చేయాల్సి ఉండగా వారు



ఏమాత్రం పట్టించుకోక పోవడంతో అటేండర్లు సీనియర్ అసిస్టెంట్లు, జెటివోలు తమను ఎవరు పట్టించుకుంటలేరు కదా అని అలుసుతో ఎంచక్క ఇళ్లలోనే ఉంటూ ఎంజాయ్ చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. నెల నెల వేలకు వేలు వేతనాలు పొందుతూ కనీసం అటేండర్లు కూడా కార్యాలయాలకు కన్నెత్తి చూడక పోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. పలుమార్లు పాత్రికేయులు కార్యాలయాన్ని సందర్శించగా సిబ్బంది కాని, అధికారులు కాని లేకపోవడంతో కార్యాలయం అంతా బోసిపోయినట్లు కనిపించింది. అసలే ఓ పక్క శిథిలావస్థలో ఉన్న భవనం కాగా దానిని ఎవరు పట్టించుకోక పోవడంతో దుమ్ము, దూళి, చెత్తా చెదారంతో నిండి ఉంది. జిల్లా స్థాయి అధికారులు సైతం ఈ కార్యాలయాన్ని కాని, సిబ్బంది పని తీరును కాని పర్యవేక్షించక పోవడం ఆశ్చర్యంగా ఉందని స్థానికులు విమర్శస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతి రాజ్‌శాఖలో ఉన్న జిల్లా స్థాయి అధికారులు నర్సంపేట, చెన్నారావుపేట, సబ్ డివిజన్‌ల అధికారుల పనితీరును పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.



# అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం





(మొదటి పేజీ తరువాయి..)

రోడ్డును బాగు చేస్తున్న క్రమంలో రోడ్డుపై అంతట కంకర కుప్పలు పోసి ఉంచడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. మరోవైపు ఈ మార్గంలో వెళుతున్న వాహనదారులు రోడ్డు మరమ్మత్తులో ఉందన్న విశయాన్ని గమనించకుండా వేగంగా వెళుతున్న క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రహదారిపై ఈనెల 28 రాత్రి వెళుతున్న ఓ కారు పక్కనే ఉన్న వ్యవసాయబావిలోకి దూసుకుపోగా అందులో ప్రయాణిస్తున్న వారిలో నలుగురు జలసమాధైన సంఘటన తెలిసిందే. మరమ్మతులు జరుగుతున్న రోడ్డుపై వాహనాల రాకపోకలను నియంత్రించడం కానీ, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడం కానీ పట్టించుకోని అధికారులు ప్రమాదాలకు పరోక్షంగా కారకులవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఒక మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డుపైననే కాకుండా మండలంలోని పలు రహదారుల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని, అధికారులు ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మహబూబాబాద్ నుండి తాళ్లపూసపల్లి మీదుగా కల్వల, అమీనాపురం ద్వారా కేసముద్రంకు చేరుకునే రహదారిపై ఎన్నో మూలమలుపులు ఉండగా సూచికల బోర్డులు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా కేసముద్రం నుండి వెంకటగిరి వెళ్లే రోడ్డు పూర్తిగా శిథిలమై ఉండడంతో ప్రయాణీకులు ఈ మార్గంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పలు ప్రమాదాలకు గురువుతున్నారు. కనీసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలిగించే దిశగా కూడా అధికారులు చర్యలు చేపట్టకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు గుంతలమయమైన రోడ్లను మరమ్మతులు చేసి రోడ్ల పక్కన ఉన్న బావుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. పెద్ద మొత్తంలో ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్లు కొద్ది రోజులకే శిథిల దశకు చేరడానికి గల కారణాలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. ఈ ప్రాంతంలోని గ్రానైట్ క్వారీలకు చెందిన లారీలో భారీ లోడ్స్‌తో ఈ రోడ్లపై నిత్యం ప్రయాణించడమే రోడ్ల దుస్థితికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. హెవీ లోడ్స్‌తో వెళ్లే వాహనాలను నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు అభ్యర్థులకు ఫిజికల్ ఎఫిషియన్సీటెస్టు

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి : ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టుకు సంబంధించి జిల్లా పోలీస్‌శాఖ తరపున ప్రారంభించబోతున్న ఉచిత శిక్షణ పొందడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్పీ వినీత్ తెలిపారు. దీనికోసం ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు 8919068661 నంబర్‌కు వాట్సాప్ ద్వారా వారి పేరు, హాల్‌టిక్కెట్ నంబర్, ఫోన్ నంబర్, చిరునామాను మెసేజ్ చేసి ఉచిత శిక్షణ పొందడానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష కోసం సుమారు 200 మంది అభ్యర్థులకు 60 రోజులపాటు ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి కోచింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఫామ్ హౌస్ పంచాయితీ కేసీఆర్‌కు చెంపపెట్టు

**బెడిసి కొట్టిన కేసిఆర్ ఫామ్ హౌస్ రాజకియం**

**నిజాన్ని గెలిపించిన ఏపీబీ కోర్టు న్యాయస్థానం**

**తెల్ల మెహం వేసిన రాష్ట్ర రాజధాని పోలీస్‌లు**

**హుజురాబాద్ ప్రభారీ, తూర్పు బీజేపీ ఇంచార్జి కుసుమ సతీష్ బాబు**

*వరంగల్ అక్టోబర్ 29(ప్రభాతవార్త:*

ఫామ్ హౌస్ పంచాయితీలో కేసీఆర్ రాజకీయం బెడిసికొట్టిందని హుజురాబాద్ ప్రభారీ, వరంగల్ తూర్పు బీజేపీ ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. ఏసీబి కోర్టు న్యాయమూర్తి తీసుకున్న నిర్ణయం పై శనివారం



మునుగోడు ప్రజలు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్బంగా మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా కుసుమ సతీష్ మాబు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఒడిపోతామనే భయంతో ఎమ్మెల్యేల కోనుగోలు నీచ రాజకీయం చేసి బీజేపీపై రుద్దేప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. కేసును ఏసీబీ కోర్టు విచారణకు తీసుకునే పరిస్థితిలో పోలీసులు కేసు ఫైల్ చేయకపోవడం శోచనీమం అన్నారు. దొంగే దొంగ అన్న చందంగా కేసిఆర్ పన్నిన ఉచ్చులో రాష్ట్ర రాజధాని పోలీసులు చిక్కుకున్నారని అన్నారు. వందల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయో సమాజానికి చూపెట్టాలని అబద్ధం అప్పటి వరకు గెలుస్తుందేమో కానీ అలశ్యంగా కేసీఆర్ ఫామ్ హౌస్ కుటిల రాజకియం బయట పడిందని దీనితో రాష్ట్ర టిఆర్ఎస్ నే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇన్ని అబద్దాలు చెప్పి ఏ మొహం పెట్టుకుని మునుగోడు ఎన్నికలకు వస్తారని టిఆర్ఎస్‌ను ముంచడమే మునుగోడు ప్రజలకు ముందున్న లక్ష్యమని అన్నారు. దమ్ముంటే ఫామ్ హౌస్ సీసీ పుటేజ్ బయట పెట్టాలని అప్పుడే దోషులెవరో తెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన పోవాలంటే మునుగోడులో బీజేపీని అధిక మెజారిటితో గెలిపించడానికి సబ్బండ వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మునుగోడులో 45 వేల జనాభా ఉన్న పద్మశాలీలు ఏకతాటి పైకి వచ్చి బీజేపీ అభ్యర్ధిని భారీ మెజారిటీతో గెలిపించాలని పద్మశాలీ కుల బాంధవ్యులకు విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు



## ఎస్ఆర్‌సీఎస్ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వైజ్ఞానిక సదస్సు

**-శాస్త్రీయ దృక్పథం సైబర్ నేరాలపై అవగాహన**

*ధర్మసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



ఉనికిచెర్లలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం జన విజ్ఞాన వేదిక హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అరుణ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో నిట్ ఆచార్యులు ఆంజనేయులు శాస్త్రీయ దృక్పథం సైబర్ నేరాలు తీసుకోవాల్సి జాగ్రత్తలు గూర్చి విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులతో ముఖాముఖితో భాగంగా విద్యార్థుల శాస్త్ర సాంకేతిక రంగ ఆవిష్కరణలు అభివృద్ధి సవాళ్ల గురించి అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. జనవిజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కార్యదర్శి గోపాల్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికే బైక్ ర్యాలీ

**జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్**

*మామునూర్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

కార్మిక సమస్యలు పరిష్కారానికి కార్మిక ఐక్యత ముఖ్యమని, కలిసి కట్టుగా కొనసాగుతేనే కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలు పొందవచ్చని ధృడ సంకల్పతో కార్మిక పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న వ్యక్తి కామల్ల అయిలన్న అని చిలువేరు రాజేందర్ అన్నారు. అయిలన్న పిలుపుమేరకు వరంగల్ జిల్లా కార్మికులందరూ కలిసి ఈ నెల 31న తలపెట్టిన బైక్ ర్యాలీతో వెల్లి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడం జరుగుతుంది అన్నారు. అందులో బాగంగానే జాల్లాలోని పలు అడ్డాల పై కార్మికులను, ఇతర కార్మిక సంఘ నాయకులను కలిసి చర్చిస్తూ బిఎస్అర్ కెవస్ సంఘంతో కలిసి బైక్ ర్యాలీ పాల్గొని సహకరించవల్సి౦ధిగా కార్మికులను కోరారు. కార్మికుల ఐక్యత మన బలం, సమస్యలపై పరిష్కారణకు ఐక్యత తోనే మార్గం అని గుర్తుచేశారు.



## రోడ్డు గుంతతో పలువురికి తీవ్ర గాయాలు

*పర్వతగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని దేవిలాల్‌తండా వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతను కారు తప్పించబోయి ఎదురుగా వస్తున్న బైక్‌ను డీకొట్టడంతో బైక్‌పై వెళుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా సక్రమమైన మార్గంలో వస్తున్నా తమ తప్పేమి లేకున్నా వారికి తీవ్ర గాయాలయ్యాయని బాదితులు వాపోయారు. దీనంతటికి కారణం ప్రధాన రోడ్లపై ఉన్న గుంతనే అని నిత్యం పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇదే మార్గం గుండా ప్రయణిస్తూ ఉన్నా కనీసం ఏ రోజు మరమ్మత్తు చేర్యలు చేపట్టిన దాఖలాలు లేవని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి మరమ్మత్తు చర్యలను చేపట్టాలని వారు కోరుతున్నారు.



## మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచార జోరు

**-బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలంలో బీజేపి అభ్యర్థి అయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మేతి చందాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మర్రిగూడ మండల ఇంచార్జ్ బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, మునుగోడు ఉప ఎన్నికల ధర్మానికి అధర్మానికి జరుగుతున్న ఈ పోరులో మునుగోడు ఓటరు మహాశయులు బీజేపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ధర్మం వైపే నిలబెడతారని ధీమా వ్యక్తం చేశారు. బీజేపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెస్తం చేరువు నాల భూములను కాపాడాలి

**సిపిఎం రంగశాయిపేట కార్యదర్శి సాగర్**

*మామునూర్ అక్టోబర్ 29(ప్రభాతవార్త:*

బెస్తం చెరువు మత్తడిని, చెరువుకట్టను తొలగించి ప్రభుత్వం నిధులతో పైప్‌లేన్ వేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటి కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో బెస్తం చెరువు సందర్శించడం జరిగింది. కామ్రేడ్ మాలోతు సాగర్ మాట్లాడుతూ బైస్తం చెరువు గతంలో సందర్శించిన అనంతరం చెరువు మొత్తం కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని స్థానిక ఎమ్మార్వో నీటి పారుదల అధికారులకు అదేవిధంగా కలెక్టర్ కు మెమోరాండం ఇచ్చిన తర్వాత అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. నామ మాత్రపు సర్వేలు నిర్వహించి గాలికి వదిలేసిన పరిస్థితి కనపడుతుందని తప్పుదోవ పట్టించడానికి కొంత మంది అధికార పార్టీలో ఉన్న నాయకులు



గతంలో నాల డైరెక్షన్లో మార్చి ఆ నాలో ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొన్నారు. గతంలో భారీ వర్షాల కారణంగా నాల ప్రాంతన్ని కబ్జా చేయడం చేత ˇవాటర్ అంత కూడా దారి మళ్ళి స్మశాన వాటిక ఆనుకుని కట్ట తెగిపోవడం జరిగిందని స్థానిక నాయకులు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తూ కాంట్రాక్ట్ వర్క్ చేయించడం జరుగుతుందని వెంటనే అధికారులు స్పందించి నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాదీనం చేసుకోవాలని లేని పక్షంలో ప్రజలందరినీ సమీకరించి మేమే ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటి సభ్యులు డి.సాంబమూర్తి, ఎం.ప్రత్యూష, జి.ఓదెలు, టి,రత్నం, ఎం.జ్యోతి శాఖ కార్యదర్శులు కుమూర్ రాజు, విజయ్, మల్లయ్య, చరణ్, ప్రకాష్, అనిల్, రాజేందర్, ఉపేందర్, రాజు, క్రాంతి, హర్షం, కిట్టు, శివ, అనిల్, లక్ష్మి, కవిత, లావణ్య, కోమల, ప్రభాకర్, శ్రీనిశాస్, భారత్, సునీల్, యకయ్య, పూర్ణందర్, లక్ష్మణ్, విజయ్, హరినాథ్ లదితరులు పాల్గన్నారు.

## రక్తదాతలుగా భీమదేవరపల్లి మండల వాసులు

*భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



హన్మ కొండలో రక్తదాన శిభిరంలో రక్తదా తలుగా భీమదేవరపల్లి మండల వాసులు పాల్గొన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వం సందర్భంగా కాజీపేటలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో ముస్తాఫాపూర్ గ్రామ సర్పంచ్ ప్రభాకర్ ఆద్వర్యంలో ముల్కనూర్ వంగర ముస్తాపూర్ గ్రామాల్లోని యువకులు రక్తదాతలుగా రక్తదాన శిభిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రక్తదాతలను ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ వంగర ఎస్సై మౌనిక రెడ్డి అభినందించారు.

# పరకాల వార్త

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



పరకాల డివిజన్‌లోని శనివారం నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం తొలి శనివారం నాగుల చవితి పండుగ రావడంతో విశేష పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. నాగుల చవితిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పుట్టలో పాలు పోసి ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయాన్ని భక్తులతో కిటకిటలాడాయి. పరకాల మండలంలోని అన్ని గ్రామల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. పట్టణంలోని భవానీ కుంకుమేశ్వరస్వామీ, ఆలయం, శివాలయం, దక్షిణ ముఖ అంజనేయస్వామి ఆలయం, పట్టణ శివారు ప్రాంతాల్లోని గుడిమీట్ట ఆలయం పుట్టల దగ్గర భక్తులు పూజలు చేశారు. సంప్రదాయం ప్రకారం చవితి ఉత్సవాలు చేసుకునేందుకు జనం ఆసక్తి కనబరిచారు. తెల్లవారు జామునుంచే ప్రజలు పుట్టల దగ్గర బారులు తీరారు. భారతీయ సనాతన సంప్రదాయాల్లో నిర్వహించే నాగపూజను భక్తితో నిర్వహించారు. ఈశ్వరాంశ



ప్రతి ప్రాణిలోనూ వ్యాపించి ఉన్నదని భక్తుల నమ్మకం ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవతలను పూజించారు. పుట్టకు పూజచేసి పండుగ జరుపుకున్నారు. నాగులచవితి వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెల్లవారుజామునే తలంటి స్నానం, శుభ్ర వస్త్రధారణ, పూజాసామాగ్రితో ఆయా ప్రాంతాల్లో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పూజలు చేశారు. ఈ పర్వదిన కార్యక్రమంలో దీపావళినాడు కాల్చగా మిగిలిన టపాసుల్ని నాగులచవితినాడు వెలిగించి పిల్లలు సంబరపడ్డారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త

అన్నదానం అన్ని దానాలలో కెల్లా ఉత్తమమైనదని, అన్నదానాన్ని మించిన పుణ్యకార్యం లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పేర్కొన్నారు. బిక్షపతి, చంద్రకళ దంపతుల మనుమరాలు శ్రీనిక జన్మదినం సందర్భంగా పట్టణంలోని భవానీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జన్మల్లోకెల్లా మానవజన్మ ఎంతో ఉత్తమమైనదని అటువంటి మానవ జన్మ సార్ధకం కావాలంటే సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. కుంకుమేశ్వర స్వామి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షింగా ఉండాలని వేడుకున్నట్లుగా తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు వీరికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల రోజుల పాటు జరిగే అన్నదానం కార్యక్రమాన్ని స్వీకరించాలని బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, సంపత్‌కుమార్‌శర్మ, బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, కౌన్సిలర్లు దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్, బెజ్జంకి పూర్ణచారి, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, నాయకులు సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్, భాస్కరచారి, ఎర్రం రామన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్‌సిలెండర్ పేలి ఇళ్లు దగ్ధం...!

**కాలిబుడిద అయిన 20వేల నగదు, బంగారం, సామాగ్రి**

నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రమాధవశాత్తు గ్యాస్ సిలెండర్ పేళి ఓ వృద్ధురాలు ఇల్లు పూర్తిగా దగ్ధమై అందులో నగదు, ఆభరణాలు వస్తువులు అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండలంలోని మేడపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాదితురాలు, గ్రామస్తుల కథనం ప్రకారం మేడపల్లి గ్రామానికి చెందిన ఆకారపు సమ్మక్క గ్యాస్ పొయ్యిపై చాయ తయారు చేసుకునేందుకు మంట వెలిగించి మరిచిపోయి రోజువారి కూలి పనికి వెళ్లింది. పొయ్యిపై ఉన్న గిన్నె వెడెక్కడంతో ప్రమాధవశాత్తు మంటలు అంటుకొని గ్యాస్ సిలెండర్ పేలి పూర్తిగా ఇల్లు దగ్ధమైంది. గ్రామంలో మంటలు భారీగా చలరేగడంతో గమణించిన గ్రామస్తులు మంటలను ఆర్పారు. ఈ లోపే ఇంట్లో ఉన్న 20వేల నగదు, బాదితురాలు కూతురికి సంబందించిన 16 తులాల బంగారు ఆబరణాలు కాలి బూడిదగా మారాయి. అంతేగాకుండా ఇంట్లో ఉన్న సామాగ్రి నిత్యవసర సరుకులు పూర్తిగా దగ్ధం కావడంతో బాదితురాలు రోధనలు మిన్నంటాయి. వృద్ధురాలికి ఉన్న నీడనిచ్చే ఇల్లు పూర్తిగా దగ్ధం కావడం బాదాకరమని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.



### తక్షణం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పెద్ది....

గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటనను తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బాదిత కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక తహసీల్దార్ దూలం మంజుల 50 కిలోల బియ్యం, సర్పంచ్ లావుడ్య తిరుపతి 25 కిలోల బియ్యం, వెయ్యి రూపాయల నగదు మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన వక్కల వెంకటేష్ రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాదితురాలి కుటుంబానికి అండగా ఉంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్థానిక సర్పంచ్ తిరుపతి ద్వారా తెలియజేశారు.

## జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశ సమైక్యత కోసం భారత్ జోడో యాత్ర చేస్తున్న సందర్భంలో ఇనుగాల యువసేన పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్ ఆధ్వర్యంలో జోడో యాత్రకు కాంగ్రెస్ నాయకులు శనివారం బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మాట్లాడుతూ విభజన రాజకీయాల విద్వేషాల నుండి విచ్ఛిన్నమవుతున్న భారతదేశాన్ని ఐక్యత చేయడం కోసం ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొచ్చు చందర్, ఒంటేరు రామ్మూర్తి, అలీ తదితరులు తరలి వెళ్లారు.

## రాయపర్తి పోలీస్టేషన్‌కు మెడికల్‌కిట్ అందజేత




రాయపర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

లైన్స్‌క్లబ్ వర్ధన్నపేట మెడికల్ కిట్‌ను స్థానిక పోలీస్టేషన్‌లో అందించారు. ఈ సందర్భంగా రాయపర్తి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బండారి రాజు మాట్లాడుతూ లైన్స్‌క్లబ్ వర్ధన్నపేట వారు ఇచ్చిన మెడికల్ కిట్‌తో అత్యవసర సమయంలో మాకు ఎంతో ఉపయోపగుడుతుందని అన్నారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బిల్లా సుభాష్‌రెడ్డి, సెక్రటరి అల్లాడి సతీష్ పీసీలు సంపత్‌ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు నాయకులు

పర్వతగిరి, ప్రభాతవార్త

జోడోయాత్రకు పర్వతగిరి మండలం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరళివెళ్లారు. తరళివెళ్లిన వారిలో పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, సోమారం గ్రామ ఎంపిటిసి సరోజన లచ్చునాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మండల ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, పట్టణ అధ్యఓఉలు కూసం రాంచందర్, పర్వతగిరి, ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, మండల ఎస్సీ, సెల్ అధ్యక్షులు మాంకాల శ్రీనివాస్, పర్వతగిరి ఎస్టీ సెల్ అద్యక్షులు లచ్చునాయక్, ఎస్సీ సెల్ కార్యదర్శి దబ్బెట నర్సయ్యతో పాటు పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రకు తరలివెళ్లారు.

## ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దవంగర, అక్టోబర్ 29, ప్రభాతవార్త

బీపీ, షుగర్ బాధితులు ప్రభుత్వం అందించే ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గాజుల శోభప్రసాద్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొరిపల్లి గ్రామంలో గ్రామపంచాయితి కార్యాలయంలో బాధితులకు ఎన్‌సీడి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో బిపి, షుగర్ బారిన పడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేస్తున్నదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



రాయపర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని బంధన్‌పల్లి టిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలుకపల్లి రమేష్‌సోదరుడు ఎలుకపల్లి సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాధంలో మరణించగా శనివారం ఆయన కుటుంబ సభ్యులను జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి. నయీమ్, స్థానిక సర్పంచ్ భూక్య దీప్లనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ధౌడిశెట్టి రామరావు, రాయపర్తి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, పూర్ణ, చెవ్వ నారాయణ, రాజయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్ రాజమని మొగిలి ఆర్థిక సహాయం

ధర్మసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని రాయుగూడెం గ్రామానికి చెందిన కలకోల్ల భరత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారు శనివారం స్థానిక సర్పంచ్ వాంకుడోతు రాజమని మొగిలి భరత్ కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద దళిత కుటుంబాలకు నివాస స్థలాలు ఇవ్వాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

నిలువ నీడలేని దళిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలను అందించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందం కోరారు. హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామానికి చెందిన నివాస స్థలాలు లేని నిరుపేద దళిత కుటుంబాలు గ్రామంలోని సర్వే నెంబర్ 516లో గల ప్రభుత్వ భూమిలో గత పది నెలల క్రితం గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని కుటుంబాలకు హక్కు పత్రం కల్పిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రినే అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగిందని, పేదకుటుంబాలు వేసుకున్న గుడిసెలకు హక్కు పత్రాలు కల్పించాలని, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ గుడిసె వాసులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఇంటి స్థలాన్ని లేని పేద దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిలో వేసుకున్న వాటికి హక్కు చూపించకుండా భూకబ్జాదారులు ప్రభుత్వ భూమిపైన కన్నేసిన అధికారులు, పాలక ప్రభుత్వం స్పందించపోవడం, భూభకాసురులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. పేదవాడు 60గజాల జాగ కోసం పలుమార్లు సంబంధిత రెవిన్యూ అధికారులను కలిసి విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రెవిన్యూ జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ భూములలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసెవాసులు పోరాట నాయకులు దోమ రాకేష , మంద జ్యోతి, పూల సరోజన, మిదున, విజయ, నిర్మల, సాంబలక్ష్మి, కల్పన, కవిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా మాలోతు లింగునాయక్ ఎన్నిక

*శాయంపేట, అక్టోబరు29, ప్రభాతవార్త:*



మండలంలోని సూర్యనాయక్ తండా గ్రామంలో యూత్ ఎన్నిక జరిగింది. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా మాలోతు లింగునాయక్‌ను యూత్‌సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జరుపుల సునీల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోతు సదర్‌లాల్, ట్రెజరీ మాలోతు భావ్‌సింగ్, మీడియా ఇన్‌చార్జి మాలోతు దేవ్‌సింగ్, సలహాదారులు జరుపుల రాజు, కార్యదర్శి జరుపుల అమిత్, మాలోతు సుధాకర్, సభ్యులు అజమేరా కృష్ణ, గుగులోతు జై, జరుపుల కళ్యాణ్, లావుడ్య చిట్టు పాల్గొన్నారు.

## దూరవిద్య పరీక్షల్లో 38మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29, ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 38మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 31మంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో ఏడుగురు డిబార్ అయినట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఇంపార్సినేషన్ కింద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉట్నూరులో ఒకరికి బదులు మరొకరు పరీక్షరాస్తూ పట్టుబడ్డారని, వారిపైన కేసునమోదు చేశామని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## కాటమయ్య గుడికి భారీ విరాళం

*శాయంపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త:*



శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలోనూతనంగా నిర్మిస్తున్న కాటమయ్య ఆలయ నిర్మాణానికి కొప్పులగ్రామానికి చెందిన శాయంపేట మండలం మాజీ జడ్పీటీసీ వంగల నారాయణరెడ్డి హన్మకొండలోని తన నివాసంలో రూ.50,216లను విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా వంగల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. గొప్ప కార్యానికి సహకరిస్తున్న ప్రవతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గౌడసంఘం పెద్దలు వారిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్‌గౌస్, గౌడసంఘం పెద్దలు ముక్కెర మొగిలి, సుదగాని భిక్షపతి, జనగం రమేష్, గట్టు రాజమౌళి, పెరుమల్లసంతోష్, బేరుగు రాకేష్ పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో వాటర్ బిక్స్‌ప్రదర్శన

*మామునూర్ అక్టోబర్ 29భాతవార్త:*

కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో వాటర్ బిక్స్ శనివారం రోజు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త డా.రాజన్న అధ్వర్యంలో ధర్మసాగర్ గ్రామంలో మినరల్ బిక్స్ పైన ప్రథమ శ్రేణి ప్రదర్శన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజన్న మాట్లాడుతూ గొర్రెల్లో నట్టల నివారణ మందులను సంవత్సరానికి నాలుగు సార్లు త్రాగించాలని సూచించారు. మినరల్ బ్రిక్స్‌ని వారి కొట్టల్లో వేలాడ తీసుకున్నట్లయితే వాటిని ఖాళీ సమయంల్లో గొర్లు నాకడం మూలాన వాటికి కావలసిన ఖనిజ లవణాలు అన్ని గొర్రెపిల్లల్లో నట్టల నివారణ జరుగుతుంది అన్నారు. ఖనిజ లవణాల సక్రమంగా శరీరానికి అందడం మూలంగా అవి తోందరగా ఎదకొచ్చి కట్టడానికి ఆస్కారం ఉంటుందని గొర్రె కాపరులు తమకు ఉన్నటువంటి గొర్రె మందల్లో సుమారుగా ప్రతి 100 గొర్రెలకు ఒక మూడు నుంచి నాలుగు పోట్టేల్లను పెట్టుకున్నట్లయితే 18 నెలకు రెండు ఈతలు ఈనడానికి ఆస్కారం ఉటుందని తెలిపారు. డా.బి.యన్.రెడ్డి పశు విజ్ఞాన శాస్త్రవేత్త, డి.రవిందర్ మాట్లాడుతూ కాలిపుండు రోగాలు నివారణ గురించి గొర్రె కాపరులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. నాసి రకమైన గొర్రెలను సుమారుగా 10 శాతాన్ని ప్రతి సంవత్సరం ఏరివేయాలన్నారు. స్థానిక పశువైద్యాకారి డా.భూమయ్య, గొర్రెల మేకల సంఘాల అధ్యక్షులు రమేష్, సాంబరాజు, గొర్రెల కాపర్లు పాల్గొన్నారు.




## అకౌంటింగ్‌లో జవాబుదారితనం అవసరం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28, ప్రభాతవార్త:*



అకౌంటింగ్‌లో జవాబుదారితనం అవసరం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ప్రిన్సిపాల్స్, డ్రాయింగ్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మార్పులు అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్ ఆఫీస్ దిశగా అడుగులు వేస్తున్నట్లు దీంతో తద్వారా సరిగా మానవ వనరులు వినియోగం జరుగుతుందని, రాబడి, ఖర్చులను అంచనా వేయాలని కేవలం కేంద్రీకృత అకౌంటింగ్, ఆడిట్ అవసరం అన్నారు. రిజిస్ట్రార్ వివిధ అకౌంట్స్‌ను వివరించారు. రెండు అకౌంట్స్ మాత్రమేకలిగి ఉండాలని ప్రిని ్సపాల్స్‌ను కోరారు. డైరెక్టర సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు చైర్మన్ ఆచార్య టి.శ్రీనివాసరావు నూతన సాఫ్ట్‌వేర్‌ను ఎలా ఉపయోగపడుతుంది, దానివలన సమయం ఎలా ఆదా అవుతుందో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్యసురేష్‌లాల్, ఆచార్య టిశ్రీనవాసులు, ఆచార్య కె.రాజేందర్, ఆచార్యబన్న ఐలయ్య, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య వరలక్ష్మీ, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ కె.శ్రీలతతోపాటు వివిధ కళాశాలలు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం

*ధర్మసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలను లయన్స్‌క్లబ్ కనకదుర్గ హన్మకొండ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, డాక్టర్ తిరుపతి రావు, డాక్టర్ రాజేశ్వరీలతో కూడిన వైద్య బృందం కంటి పరీక్షలు, స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. దాదాపు 200 మందికి పరీక్షలు నిర్వహించగా 40 మందికి కంటికి సంబంధించిన మేజర్ ఆపరేషన్స్ చేయాలని నిర్ధారించారు.




విద్యార్థులకు మంచి ఆరోగ్య అలవాట్ల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు సులోచన, వనజ, ఉషామార్త, సంయుక్త, వెంకట రామారావు, ఎంపీటీసీ బొడ్డు శోభ, ఉపసర్పంచ్ అరుణ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అనిత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## క్రికెట్ ఫైనల్ టోర్నీలో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విజయం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29, ప్రభాతవార్త:*

ఇంటర్ కాలేజియేట్ పురుసుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల విజయంసాధించింది. మాస్టర్‌జి కళాశాల 142పరుగులు నిర్దేశించంది. అనంతరం వాగ్దేవి డిగ్రీ కాలేజీ 143పరుగులు చేసి విజయం సాధించిందని విశ్వవిద్యాలయ క్రీడాకార్యదర్శిని డాక్టర్ టి.సవితా జ్యోత్స్న తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి విజేతలకు బహుమతులు అందచేశారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలి అని అన్నారు.






## జర్నలిస్ట్ మురళి సేవలు మరువలేనివి

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఈటీవీ రిపోర్టర్ మురళి సేవలు మరువలేనివని నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు అన్నారు. భారత్ జోడో యాత్రలో మహబూబ్‌నగర్ ప్రాంతలో ఉన్న నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి మాట్లాడుతూ ఈటీవీ రిపోర్టర్‌గా నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసూస్తూ రాజకీయ పరిణామాలపై అనేక కథనాలను ప్రచురించిన మురళి అనారోగ్యంతో మృతి చెందడం మీడియాలోకానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా భారత్ జోడో యాత్రలోని మహబూబ్‌నగర్ జిల్లా పట్టణంలో క్యాంపులో మురళి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. మీడియా ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు సరళయాదవ్, ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ బొంత మురళి, కాంగ్రెస్ నాయకులు గొర్రె నవీన్, మంతెన సునీత, సంతోష్‌లు పాల్గొన్నారు.

## మురళి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కిడ్నీ సంబందిత అనారోగ్యంతో మృతిచెందిన జర్నలిస్ట్ ములుక మురళి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూపాయలు 50వేల



ఆర్థిక సహాయం అందజేసి నివాళ్లర్పించారు. శనివారం మండలంలోని నాచినపల్లి గ్రామంలో జర్నలిస్ట్ మురళి ప్రార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. గత కొద్ది మాసాలుగా అనారోగ్యంతో బాదపడుతున్న జర్నలిస్ట్ మురళికి నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నతమైన వైద్యం అందించడానికి సహాయం అందించామని ఆయన తెలిపారు. మంచి స్వభావం కలిగిన మురళి అందరితో కలిసి ఉండేవాడని ఆయన అన్నారు. కాగా నర్సంపేట జర్నలిస్ట్ సంఘ నాయకులు మురళి ప్రార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కాగా ఎన్ఆర్ఐ టిఆర్ఎస్ సెల్ అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ ప్రార్ధీవ దేశానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అశోక్, శివుడు, కామగోని శ్రీనివాస్, స్వామి, రడం శ్రీనివాస్, వీరస్వామి, రాజేందర్‌రెడ్డి, గోపి, తదితర జర్నలిస్టులతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, పిండి కుమారస్వామి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, జంగ రాజిరెడ్డి, మచ్చ రాజు, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, మోహన్ తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుక మురళి ప్రార్ధీవ దేహానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ప్రార్ధీవ దేశానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్లాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, స్థానిక సర్పంచ్ పెండ్యాల మమత రాజు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారం

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బాదిత కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు సహకారం అందించారు. గ్రామానికి చెందిన గొల్లపల్లి నాగరాణి అనే మహిళా ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన శ్రావణి సిందులను పరామర్శించి మనోదైర్యం కల్పించారు. అనంతరం తమవంతు సహాయంగా రూపాయలు 7500 అందించారు. పరామర్శించిన వారిలో పాఠశాల హెచ్‌ఎం హరి, అనిత, రమేష్, వేదప్రకాష్, ఓంప్రకాష్, సంధ్య, జ్యోతి, దస్రులు ఉన్నారు.

## లింగాపురం మెపా కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ నూతన గ్రామ కమిటీని డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి ముదిరాజ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అద్యక్షులుగా తాడెం దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల రాజేష్, ఉపాధ్యక్షులుగా అల్లం రాజు, నిమ్మనబోయిన హరీష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ యువతీ యువకులంతా రాజకీయాలను పక్కన పెట్టి చదువులపై దృష్టి పెట్టాలన్నారు. విద్యా ఉద్యోగ, అవకాశాలను అందిపుచ్చుకొని భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. అంతే తప్పా రాజకీయ నేతలతో వెళితే ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అలాగే ముదిరాజ్ కులస్తులంతా ఐక్యతను చాటుకొని సమస్యలపై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంతరబోయిన నగేష్, కీసరి సాంబరాజు, ముత్యం రాజు, ముత్యాల రాజ్‌కుమార్, హంస సురేందర్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐజిబిసితో జయముఖి కళాశాల ఒప్పందం



చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల యాజమన్యాం శంకర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కమిటీ సమావేశంలో మెమోరియల్ ట్రస్ట్ ఆఫ్ గ్రీన్ బిల్డింగ్‌తో అవగాహన కదుర్చుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ఒప్పందం కుదురడం కళాశాలకు ఎంతో గర్వకారణమన్నారు. ఆసియాలో ఇది అతిపెద్ద కాన్ఫరెన్స్ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా 40 మంది విద్యార్థులు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ గులాం ఖ్యాదర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావులు పాల్గొనడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో కళాశాల మరిన్ని అంతర్జాతీయ సంస్థలతో ముందుకు సాగుతామనా న్నరు. కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

## కార్యకర్త కుటుంబానికి టిఆర్ఎస్ నాయకుల పరామర్శి

చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో కార్యకర్త కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బానోతు రాములు అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డిలు తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, మండల నాయకులు కంది కృష్ణచైతన్య, బానోతు వీరన్న, వెల్దె సారంగం, బానాపురం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరుపుకునే నాగుల చవితి పండుగను శనివారం డివిజన్‌లోని మహిళలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న దేవాలయంలో ఉన్న పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. అదేవిధంగా సర్వాపురం, గ్రామ శివారులో ఉన్న దేవాలయంలో మహిళలు పూలు, పండ్లు పాలతో పూజలు నిర్వహించారు.

నల్లబెల్లిలో....

కార్తీక మాసంలో వచ్చే చవితి తిధిని నాగుల చవితిగా జరుపుకునే పండుగను శనివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. చవితి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని అభయనాగేంద్రస్వామి దేవాలయంలో భక్తులు వేకువ జామునుండే పోటెత్తి తమ మొక్కులను సమర్పించడుకోవడంతో పాటు పుట్టలో పాలు పోసి ఒక్క పొద్దులు నిర్వహించారు. ఉదయం గురుస్వామి గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా అభయనాగేంద్రస్వామి దేవాలయాన్ని సంప్రోక్షణ చేసి పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, రజిత, నిహారిక, విజయలక్ష్మి, సునిత, ధనలక్ష్మి, సాహితి, స్వరూపతో పాటు పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు మురళికి ఘన నివాళి



నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

కిడ్నీవ్యాధితో బాదపడుతూ మృతిచెందిన నర్సంపేట డివిజన్ ఈటీవీ రిపోర్టర్ మురళికి తోటి రిపోర్టర్లు శనివారం ఘనంగా నివాళ్లర్పించారు. నర్సంపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్థానిక అతిథి గృహం నుంచి అమరవీరుల స్థూపం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద మురళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఒగ్గిడి శివుడు, అశోక్, రడం శ్రీనివాస్, కోదాటి గోపికృష్ణ, స్వామి, జగదీశ్వర్‌తో పాటు ఇతర మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిరోదించాలి

నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మానవ, బాలల అక్రమ రవాణాను నిరోదించాలని తెలంగాణ ఉద్యమకారులు శాడ సరితరెడ్డి, ప్రిన్సిపాల్ బొల్లె ఉదయశ్రీ అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాలికల రక్షణ కోసం సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వ్యవహరించాలని, వారితో తప్పకుండా కొంత సమయం కేటాయించి వారి మంచి చెడలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్, పోలీస్ డిపార్ట్‌మెంట్ అయితే 100, చైల్డ్‌లైన్ 1098 నెంబర్‌లకు, షీ టీమ్ 9491089257 తక్షణమే ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు అమీనా, బటూల్ శ్రీసుధ, వెంకయ్య, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ భారత్ జూడోయాత్ర



**లింగాలఘణపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:**
రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్ జూడోయాత్రలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో మన్యంకొండ గ్రామంలో సభా వేదికపై జనగామ జిల్లా కళాకారులు సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య బృందంచే ఆటపాటలతో ధూంధాం కార్యక్రమం నిర్వహించారు.

## ఐటీఐ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఊరట

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:**
ఐటీఐ చదివే విద్యార్థులు ఎవరైనా సరే వారు ఆరు అవకాశాలలో మూడుసంవత్సరాలలోపరీక్షలు పాస్‌కావాలి లేనిపక్షంలో వారు ఐటీఐ సర్టిఫికెట్‌కు అనర్హులు అవుతారు. కానీ కేంద్ర ప్రభుత్వంలోని స్కిల్ డెవలప్మెంట్ వారు 2014నుంచి ఇప్పటివరకు ఐటీఐలో అడ్మిషన్ ఉండి పరీక్షలు రాసి ఫెయిల్ అయిన వారికి లేదా అసలే పరీక్షలు రాయని వారికి ఒకసారి పరీక్షలు రాసే అవకాశం ఇస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ప్రైవేటు ఐటీఐల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సాయితేజ ఐటీఐ జనగామ ప్రిన్సిపాల్ పిల్లలమర్రి వెకంటేశం శనివారం తెలిపారు. ఉపాధి అవకాశాలు పొందుటకు పరీక్షలు రాయదల్చుకున్న విద్యార్థులు నవంబరు 5లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## జుడో యాత్రకు తరలిన మాజీ ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
జాతి సమైఖ్యత కోసం రాహుల్‌గాంధీ తలపెట్టిన జుడో యాత్రలో పాల్గొని రాహుల్‌గాంధీతో కలిసి నడవడానికి మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మహబూబ్‌నగర్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## పోడు భూములను సర్వే నిర్వహించిన అధికారులు

**ఖానాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని పోచారం, మంగళవారిపేట నాజితండా, భద్రుతండా గ్రామపంచాయతీల పరిధిలోని పోడు భూములను ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్యలు సర్వే అధికారులు, ఎఫ్ఆర్సీ కమిటీతో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ పోడు రైతులకు శాశ్వత పరిష్కారం కోసం ల్యాట్ ట్యాడ్ ద్వారా సమగ్రమైన సమాచారాన్ని రైతుల ముందుకు తీసుకొచ్చి ఎఫ్ఆర్సీ పట్టాలు (హక్కుపత్రాలు) ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా అందిస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి రమేష్, బానోతు శ్రీనివాస్, గుగులోతు బాలునాయక్, కృష్ణ, రాజు, ఫారెస్ట్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నవాబుపేట పశువుల సంత సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం



**లింగాలఘణపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలం నవాబుపేటలోని శ్రీకోదండరామస్వామి దేవాలయం ఆవరణలో ప్రతీ శుక్రవారం జరుగు పశువుల సంత రహదారి కొరకు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటనను నవంబరు 9న ఉదయం 10గంటలకు జనగామ జిల్లా కార్యాలయం నందు జరుపబడునని తెలిపారు. వచ్చేనెల నవంబరు 19-22 నుంచి 18-11-2023వరకు ఒక సంవత్సరానికి గాను పశువుల రహదారి కొరకు హక్కు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రజనీకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఈనెల శనివారం నుంచి వచ్చేనెల నవంబరు 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దేవస్థానం కార్యాలయంలో రూ.5వేలు చెల్లించి టెండర్‌షెడ్యూల్ రశీదు పొందాలన్నారు. అలాగే పదిలక్షల డీడీతో వచ్చేనెల 9వ తేదీ ఉదయం 10గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం జనగామకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఆలయ ఈవో కార్యాలయాన్ని సంప్రదించాలని ఈవో కోరారు. మరిన్ని వివరాలకు 9490145010 లేదా 9000584624 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిరోదించాలి




**నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మానవ, బాలల అక్రమ రవాణాను నిరోదించాలని తెలంగాణ ఉద్యమకారులు శాడ సరితరెడ్డి, ప్రిన్సిపాల్ బొల్లె ఉదయశ్రీ అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాలికల రక్షణ కోసం సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వ్యవహరించాలని, వారితో తప్పకుండా కొంత సమయం కేటాయించి వారి మంచి చెడలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్, పోలీస్ డిపార్ట్‌మెంట్ అయితే 100, చైల్డ్‌లైన్ 1098 నెంబర్‌లకు, షీ టీమ్ 9491089257 తక్షణమే ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు అమీనా, బటూల్ శ్రీసుధ, వెంకయ్య, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌లో స్వచ్ఛభారత్

**నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**




నెకొ ్ండ సహకార సంఘం డీసీవో సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో సహకార సంఘం సిబ్బంది శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. సొసైటి పరిసరాలను శుభ్రం చేసి చెత్త పిచ్చి మొక్కలను తొలగించి సొసైటికి వచ్చే రైతుల సౌకర్యం కోసం సహకార సంఘం పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో మేడం సురేష్, సిబ్బంది, పొట్లపల్లి సురేష్, ఎండి. అస్మద్‌బి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
మండలంలోని చాపల్లి గ్రామానికి చెందిన మాదరి పగిడయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పగిడయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, సీనియర్ నాయకులు ఎండి. ఖలీల్ ఖాన్, ఆయూబ్‌ఖాన్, వావిలాల నర్సింగరావు, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, వావిలాల చిన్న యల్లయ్య, చేల వినయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెరాస నేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం



**రఘునాథపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త:**
మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికిచెందిన తెరాస సీనియర్ నాయకులు ఏదునూరి గట్టేశం మాతృమూర్తి లక్ష్మీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వారి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియచేశారు. పరామర్శించిన వారిలో జనగామ జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యుడు రామజోడు రాంబాబు, మల్కాపురం లక్ష్మయ్య, మాజీ జడ్పీటీసీ శారదా బూక్యహుస్సేన్, పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, శాగా శ్రీను, రొయ్యల భాస్కర్, వడ్లకొండ శివప్రసాద్, రంగురాంబాబు, పలుగ్రామసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి



**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:**
నాగుల చవితి సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని మర్రిచెట్టు శివాలయంలో పూజారులు రామలింగయ్య శర్మ, ప్రవీన్‌శర్మ, శివరాం శర్మ, రపవీణ్‌శర్మ, శివరాం శర్మల వేదమంత్రాల నడుమ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్దలతో పుట్టచుట్టూ ప్రదక్షిణలు చేసి పుట్టలో పాలుపోసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కొలిపాక సునీత, సతీష్, లక్ష్మీ, భాస్కర్, కొండయ్య దంపతులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై అధికారులకు నిర్లక్ష్యమెందుకో ....?

**చెరువుల మరమ్మత్తు పనులపై డీఈని నిలదీసిన సర్పంచ్‌లు, జడ్పీవైస్‌చైర్‌పర్సన్**

**భగీరథ నీళ్ళు రావడం లేదని ఏఈ నవీన్‌పై కామవరం సర్పంచ్ ఆగ్రహం**

**ఐసీడీఎస్, వెటర్నరీ, విద్యాశాఖ, మూడు పీహెచ్‌సీల వైద్యులు, మూడు దఫాలుగా ఎగనామం**

**అటవీశాఖ చేపట్టిన పనులను తెలపాలని ఎఫ్ఆర్‌వోను కోరిన జడ్పీటీసీ**

**కాటాపురం జీసీసీ డిపోకు కరెంటు లేక ఇక్కట్లు పడుతున్నారని కోప్షన్ సభ్యుడి ఆరోపణ**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**
ఏజెన్సీ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులకు నిర్లక్ష్యమెందుకోనని ఎంపీపీ గొంది వాణిశ్రీ, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఎంపీడీవో అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సభను ప్రారంభిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఈ ఏడాది చేపట్టిన పనులను తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఏవో జైసింగ్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో సాగు చేసిన పంటలకు ఎలాంటి తెగుళ్ళు లేకుండా సస్యశ్యామలంగా ఉన్నాయని అన్నారు. అనంతరం నీటి పారుదల చేపట్టిన పనులను సభలో తెలపమని కోరగా డీఈ సదానందం మేడారంలోని శివరాంసాగర్ చెరువు మట్టడిగికొట్టుకుపోతే రైతులే పాడు చేశారని, తెలపడంపై పై అధికారులు పట్టించుకోకపోవడం ఏ మాత్రం బాగలేదని మేడారం సర్పంచ్ చిడం బాబురావు మండిపడ్డారు. భయక్కపేటలోని చక్కెరతోగు ప్రాజెక్టు, నర్సింగాపురంలోని కాంబోజ చెరువు, కాల్వపెల్లిలోని వెంకమాంబ చెరువు, మరమ్మత్తు పనుల కోసం ప్రతిపాదనలు పంపిచామని తెలపగా బందాల సర్పంచ్ ఉయికే మోహన్‌రావు, కో.ఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, ఎంపీపీ గొంది వాణిశ్రీ, నీటిపారుదల శాఖ అధికారులు బాగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఊరట్టం వద్ద ఉన్న జంపన్నవాగుని కరకట్ట నిర్మించాలని, వరద ప్రవాహం పంట పొలాలపై పడి నాశనం చేస్తుందని అన్నారు. ఇంత చెప్పినప్పటికి చెప్పినప్పుడే తల ఊపడం అనంతరం ఆ సమస్యను పట్టించుకోకపోవడం జరుగుతుందని అన్నారు. డీఈఈ వ్యవహారాన్ని నిలదీశారు. అనంతరం చిన్ని నీటిపారుదల శాఖ ఏఈ నవీన్ మాట్లాడుతుండగా కామవరం సర్పంచ్‌లు ఏ.కళ్యాణి కల్పించుకుని గ్రామపంచాయతీ ట్యాంకు నీళ్ళు రాకుండా సీల్ చేశారని, ఇప్పుడేమో మిషన్‌భగీరథ నీళ్ళు రాకుండా చేయడం బాగా అలవాటు అయిపోయిందని అన్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య నెలకొని ఉండగా గ్రామస్తులందరూ మండిపడుతున్నారని, భలే పనిచేశారని ఏఈపై మండిపడ్డారు. గోదావరి నీళ్ళు రాకుండా ఇంటర్‌బెడ్‌లో ఆగిపోయాయని, ఒకటి .. రెండు రోజుల్లో విడుదల చేస్తామని అన్నారు. మండల వ్యాప్తంగా చాలా గ్రామాలలో నీళ్ళు బంద్ అయినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై ప్రజాప్రతినిధులు అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈ చేసేందేమీలేక నీళ్ళను వదిలారు. ఐటిడిఏ ద్వారా చేపట్టిన పనులను వివరించమన్నారు. ఏఈ ఆఫీస్‌ఖాన్ రాకుండా దుమ్మా కొట్టి సూపర్‌వైజర్‌ను పంపించడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో చేపటిన అంగన్‌వాడీ కేంద్ర భవనాలు మరమ్మత్తు పనులు ఆశజనకంగా లేవని, గంగారంలోని అంగన్‌వాడీ కేంద్రం పనులు నాణ్యతగా లేవని తెలిపారు. కంటి తుడుపుగా చేసి చేతులు దులుపుకుంటున్నారని, కాంట్రాక్టర్ పనులు చేసే సమయంలో పనులు పరిశీలించకపోవడమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌లు ఇచ్చే పర్సంటేజ్‌లకు ఆశపడిన అధికారులు పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.

**అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం**

తాడ్వాయి, నార్లాపురం, పశువైద్యాధికారులు సభకు రాకపోవడం సూపర్‌వైజర్‌ను పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వీళ్ళు విధులకు వస్తున్నారా .. లేదా అనేదికూడా ఖచ్చితంగా తెలవడం లేదని అంటున్నారు. తాడ్వాయిలోని పశువైద్యురాలు ఉండగా ఆసుపత్రికి అప్పుడప్పుడు రావడం తప్ప వైద్యం చేసిన దాఖలాలు లేవంటున్నారు. అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సహాయక ఉద్యోగినే విధులకు వస్తున్నాడని, పశువైద్యం చేస్తున్నారని సర్పంచ్‌లు అన్నారు. అదేవిధంగా తాడ్వాయి, కాటాపురం కొడిశల గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలకు వైద్యులను నియమించగా మండల సభకు రాలేదన్నారు. డీఎంవో సంధ్యారావు మాత్రమే సభకు వచ్చి విషయాలు తెలపడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ముగ్గురు డాక్టలు ఆసుపత్రిలకు రావడం లేదని, ప్రజలలోని ప్రజలు తమ దృష్టికి తీసుకుని వచ్చారు. మండల సభ అంటే అధికారులకు అలుసుగా ఉన్నట్టుందని ఎంపీపీ మండిపడ్డారు. వచే సభ నాటికి అధికారులంతా తప్పాకుండా రావాలని, గైర్హాజరు అయితే బాగుండదని అన్నారు.



**ఎంపీడీవో, తహసిల్దార్, పోలీసుల సేవలు అభినందనీయం**

ఎంపీడీవో తహసిల్దార్, పోలీసు అదికారుల సేవలు అభినందనీయంగా ఉన్నాయని, రాత్రి, పగళ్ళు అనకుండా ప్రయాణికులకు సేవలందించారని, ప్రజాప్రతినిధులు కోనియాడారు. ఎంపీపీ, జడ్పీటీసీ సర్పంచ్‌లు, ఎంపీడీలు, ఈ విషయంపై మాట్లాడుతూ .. జలగలంఛ రోడ్డు గుంతలు పడి అధ్వారంగా మారితే ప్రయాణికులకు ఇబ్బంది కలిగేలా ఉంటే రోడ్డు మరమ్మతుల పనులు చేయించి వాహనాల రాకపోకలకు ఎంతో కృషి చేశారని అన్నారు. రెండు రోజులకు ఒకసారి ఇసుక లారీలు దిగబడితే మిషన్‌ల సహాయంతో వాటిని తొలగిసి పరసా - తాడ్వాయి మధ్యలో వాహనాల రాకపోకలకు ఆంటంకటంకలుగకుండా చర్యలకు తీసుకున్నారని అన్నారు. అటవీ శాఖ చేపట్టిన పనులను తెలపాలని ఎఫ్ఆర్‌వో సత్తయ్యను కోరారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ .. తప్పకుండా తెలుపుతామని, పనుల వివర జాబితను అందరికి ఒక కాపీ సంపిస్తామని అన్నారు. 2005కు ముదుగా సాగుచేసిన పోడుభూములకే హత్య పత్రాలు వస్తాయని, ఇవతల సాగు చేసిన భూములను హకు పత్రాలు రావడం కష్టమన్నారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. కాటాపురం జీసీసీ డిపోకు కరెంటు లేక సెల్స్‌మెన్ ఇబ్బందులు పడుతున్నామని, మండల కో.ఆప్షన్ మెంబర్ చిరవరిఖాన్, ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ సభ దృష్టికి తెచ్చారు. తప్పకుండా ఈ కార్యక్రమంలో కరెంటు ఏఈ తెలిపరాఉ. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కామారం, మేడారం, నార్లాపురం, దామెరవాయి, లింగాల, బంధాల, బోనెపల్లి, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ పాకా కాంత, అధికారులు, ఏవో జైసింగ్, పిఆర్ఏఈ భిక్షపతి, డీఈ సదానందం, చేపల ఏఈ, ఐకేపీ ఏపీపీ ఐసీడీఎస్ సూపర్‌వైజర్, భగీరథ ఏఈ నవీన్ డిఎంవో సంజీవరావు, ఈజీఎస్ ఎంపీవో శ్రీధర్‌రావు, టైపిస్టు వెంకటాద్రి, ఎఫ్ఆర్.వో సత్తయ్యలు ఉన్నారు.

# మత్స్యకారులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం

**చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే... పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
మత్స్యకారులకు అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని పెద్దచెరువులు శనివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేప పిల్లలను చెరువులో వదిలారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేపపిల్లల పంపిణి కార్యక్రమంతో ముదిరాజ్ కులస్తులు ఉన్నతిగా ఎదగాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం కేసిఆర్ కృషితో రాష్ట్రంలో మత్స్య సంపద పెరిగిందని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేసే స్థాయికి మన మత్స్య సంపద పెరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఒకప్పుడు తెలంగాణకు ఆంధ్రతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి చేపపిల్లలను తీసుకొచ్చి చెరువుల్లో వదిలే వారన్నారు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతి చెరువులో గోదావరి జలాలు రావడంతో మత స్య సంపద పెరిగి ఇతర రాష్ట్రాలకు మనం చేపలను ఎగుమతి చేస్తున్నామన్నారు. కులవృత్తుల వారు ఆనందంగా సంతోషంగా ఉండాలన్నది సీఎం కేసిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. మత్స్యకారులకు ఉచితంగా వలలు, వాహానాల కొనుగోలుపై సహకారం అందిస్తున్నామన్నారు. కులవృత్తుల వారు ఆనందంగా సంతోషంగా ఉండాలన్నదే సీఎం కేసిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. మత్స్యశాఖ కార్మికులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. ఎన్నో కష్టాలను అనుభవించే వారని కాని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం హయాంలో మత్స్యకార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగారన్నారు. డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్థోమత లేని వారికి వంద శాతం సబ్సిడి ఇచి చ మత్స్యకారుల కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని తెలిపారు. కేసిఆర్ సుపరిపాలన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషు, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, మార్త ఉమాదేవి రఘుపతిగౌడ్, చందుపట్ల సుజాతసాయి తిరుపతిరెడ్డి, గొర్రె స్రవంతి రాజు, పాలకుర్తి గోపి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, ప్రజాప్రతినిదులు, మత్స్యశాఖ మున్సిపల్ అధికారులు మార్కెట్ సొసైటి చైర్మన్లు, కమిటీ సభ్యులు రైతుబందు సమితీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థి పన్నుపై 90 శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి**

**పరకాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను అదనపు రుసుముపై రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 90 శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పరకాల మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు. పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఈ నెల 31 వరకు 30 శాతం రాయితీని కల్పించిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన రాయితీ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకొని ఆస్థి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలని కమీషనర్ సూచించారు. బకాయి ఉన్న ఆస్తి పన్ను చెల్లించని వారికి నవంబర్ నుంచి పాత ప్రాపర్టీ ట్యాక్స్ నమోదు అవుతుందన్నారు. ఈ ఆఫర్ వడ్డీపై 90 శాతం రాయితీ అయినందున వెంటనే చెల్లించి అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆస్థి పన్ను బకాయిలు నవంబర్ ఒకటి తర్వాత చెల్లించే వారికి ఈ వెసులుబాటు ఉండదని పన్ను చెల్లింపుదారులు బిల్ కలెక్టర్‌లకు నేరుగా చెల్లించవచ్చని... మీ సేవా కేంద్రాలతో పాటు ఆన్‌లైన్‌లో కానీ, మున్సిపల్ కార్యాలయంలో తమ ఆస్తి పన్ను చెల్లించవచ్చని కమీషనర్ శేషు తెలిపారు.

**విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు**

# వ్యక్తిగత శ్రద్ధవహించాలి

**డీఈవో రాము**



**జఫర్‌గడ్, అక్టోబరు 29, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు విద్యార్థులపట్ల వ్యక్తిగత శ్రద్ధవహిస్తే చదువుల్లో రాణిస్తారని జనగామ డీఈవో కె.రాము అన్నారు. శనివారం జఫర్‌గడ్ మండలంలోని తిమ్మంపేట ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు కరోనా మూలంగా చదువుల్లో వెనుకబడిపోయిన విద్యార్థులకోసం ఇట్టి ప్రోగ్రాం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో విద్యార్థులు రాణిస్తారని అన్నారు. ప్రతీ విద్యార్థి బేసిక్ నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు చూడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన తీరుపట్ల డీఈవో సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ గౌసియాబేగం, రామరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లిల్లీమేరి, ఉపాధ్యాయులు రాణి, శైలజ, మంజుల, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీతో ఉద్యోగ అవకాశాలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28, ప్రభాతవార్త:**
విద్యార్తులు ఎన్‌సీసీలో చేరి శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు, క్రమశిక్షణ అలవరుస్తుందని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. శనివారం కళాశాలలోని ఆర్మీవింగ్‌లో విద్యార్థులు చేరుటకు నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో ఉపకులపతి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ జాతీయ భావం పెంపొందించడానికి ఎన్‌సీసీ ఎంతగానో దోహదపడుతుందని, ఎన్‌సీసీ సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులకు ఉన్నతచదువు, ఆర్మీరంగాలలో ప్రత్యేక కోటా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్యహనుమంతు, సహక రిజిస్టర్ కిష్టయ్య, ఎన్‌సీసీ ఆర్మీ వింగ్ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్‌స్వామి, ఎన్‌సీసీ గ్రూఫ్ కమాండింగ్ అధికారులు 300మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆయుర్వేద హాస్టల్లో విద్యార్థినిల ఇక్కట్లు

## -సందర్శించిన స్థానిక కార్పోరేటర్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా 28 డివిజన్‌లోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద హాస్టల్‌లో సరైన వసతులు లేక విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే లేకపోవడంతో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ వసతులపై ఆరా తీసి వారి ఇబ్బందుల విషయం తెలుసుకున్న 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు శుక్రవారం స్వయంగా ప్రభుత్వ ఆయుర్వేద బాలికల హాస్టల్‌కు వెళ్లి విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలు, వసతుల గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకోగా హాస్టల్‌లో బాత్రూం డోర్లు సరిగా లేకపోవడం, హాస్టల్ పరిసర ప్రాంతం శుభ్రంగా లేకపోగా చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలు మొలవడం, ముఖ్యంగా హాస్టల్ వార్డెన్, గేట్ కీపర్ కూడ లేకపోవడంతో విద్యార్థినిలు భయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని వారు తెలియజేయడంతో చెలించిపోయిన స్థానిక కార్పోరేటర్ వెంటనే బల్దియా సిబ్బందితో హాస్టల్ పరిసర ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రంగా చేయించి, బాత్రూండోర్లను వడ్రంగితో మరమ్మత్తులు చేయించడంతో పాటు హాస్టల్ సమస్యల గురించి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను చరవాణిలో స్థానిక కార్పోరేటర్ మాట్లాడగా స్పందించిన ఎమ్మెల్యే తప్పక సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో హాస్టల్ విద్యార్థినిలు స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు, బల్దియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

ధర్మసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని రాయగూడెం గ్రామ ఉపసర్పంచ్ కలకొల్ల మహేష్ సోదరుని కుమారుడు అయిన కలకొల్ల భరత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి భరత్ కుటుంబాన్ని పరామర్శించి, 5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోతు రాజమణి మొగిలి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, తాటికాయల గ్రామ సర్పంచ్ పెసరు రమేష్, జనగామ జిల్లా సీనియర్ నాయకులు మారోజు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

**రూ. 2.50 లక్షల ఎల్‌ఓసి అందజేసిన కడియం**

మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన కొయ్యడ ప్రసన్న అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని స్థానిక సర్పంచ్ మునిగాల యాకోబు ఎమ్మెల్సీ కడియం శ్రీవారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన కడియం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 2.50 లక్షల ఎల్‌ఓసి మంజూరు పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## వీరభద్రున్ని దర్శించుకున్న జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్

భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్రున్ని జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ మొకిల్ల సత్యనారాయణ గౌడ్ దర్శించుకున్నారు. శనివారం జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచన గావించి లడ్డు ప్రసాదం అందజేశారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు పోలీస్ కానిస్టేబుల్ రవి హోంగార్డు శ్రీనివాస్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### ఎం శ్రీనివాస్ స్టేషన్ మాస్టర్

వరంగల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:



నెహ్రూ యువ కేంద్రం వరంగల్, ఏవివి ఎన్ఎస్ఎస్, వరంగల్ రైల్వేస్ సంయుక్త ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా 2022 డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీ యం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి దేశంలో ప్లాస్టిక్ ని నిర్మూలిస్తేనే దేశం పచ్చగా ఉంటుందని ప్లాస్టిక్ అనే భూతం ప్రపంచాన్ని పట్టిపీడిస్తుందని దాన్ని తరిమి కొట్టడమే యువత అంతిమ లక్ష్యంగా చేసుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సేకరిస్తూ అవగాహన కార్యక్రమంలో ఏవివి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోడిమాల శ్రీనివానరావు, రైల్వే కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ ఎం.వై.కె యూత్ కోఆర్డినేటర్ ఏర్రగొల్ల భరత్వీర్, కుమార్ ఎన్ ఎస్ఎస్ వాలంటీర్స్ మౌనిక, నిచ్చెల, గాయత్రి, సుచిత్, ఆదిత్య, కార్తికేయ, అరుణ్, ఆదేశ్, రియాజ్, ఉబేష్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడు బై ఎలక్షన్ల ప్రచారంలో ఎల్కతుర్తి నాయకులు

ఎల్కతుర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మండల టీఆర్ఎస్ నాయకులు మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న బై ఎలక్షన్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారానికి వెళ్లి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు. వారిలో స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్‌తో పాటు జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి రైల్వే బోర్డు మెంబర్ వెల్తూరి స్వామి రైతుబంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఆరే సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లకొండ రాజు గుండా ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసి పిట్టల మహేందర్ కోరే, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## వన్‌టైం స్కీం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### -బల్దియా కమీషనర్ ప్రావీణ్య

### -అక్టోబర్ 31తోముగియనున్న గడువు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

ఆస్తి పన్ను వన్‌టైం స్కీర్ (ఓటీఎస్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బల్దియా కమీషనర్ ప్రావీణ్య అన్నారు. ఓటీఎస్ స్కీంలో భాగంగా పన్ను వడ్డీ 90శాతం రాయితీ పొందడానికి ఈ నెల 31వరకు మాత్రమే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సోమవారం ఓటీఎస్ వినియోగానికి చివరి రోజు దృష్ట్యా పన్ను చెల్లింపు దారుల సౌకర్యార్థం ఆదివారం ఈ సేవా, మీసేవా కేంద్రాలు తెరిచే ఉంటాయని ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా ఆప్ ద్వారా చెల్లించవచ్చని క్షేత్రస్థాయిలో బిల్ కలెక్టర్లు కుడా అందుబాటులో ఉంటారని వారికి కూడా పన్నులు చెల్లించవచ్చునని ఈ సందర్భంగా నగర కమీషనర్ ప్రావీణ్య ప్రజలకు తెలిపారు.

**వడ్డీ మాఫీ పొందిన వ్యవసాయ మార్కెట్ వ్యాపారులు...**

వరంగల్ గ్రేన్ మార్కెట్‌కు వాణిజ్య సముదాయాలకు చెందిన రవికుమార్, చంద్రశేఖర్‌లు శనివారం బల్దియా రెవెన్యూ సిబ్బందికి రూ. 546731 చెల్లించి ఓటీఎస్ పన్ను చెల్లింపులో భాగంగా సుమారు రూ. 56వేల పన్ను వడ్డీ రాయితీని పొందడం జరిగింది.



## నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయాన్ని కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి

వరంగల్ క్రైమ్ 29ప్రభాతవార్త:



నేరానికి పాల్పడితే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించే విధంగా పోలీస్ అధికారులు తమ విధులను నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ పరిధిలో వివిధ నేరాలకు పాల్పడిన నేరస్థుల నేరాలను కోర్టులో నిరూపించి నేరస్థులకు శిక్షపడటంలో కీలకంగా నిలిచిన ప్రభుత్వ న్యాయవాదులు, పోలీస్, అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ళను వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది ఈస్ట్, వేస్ట్ జోన్ల పరిధిలో జరిగిన వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితుల్లో ఐదుగురు నిందితులకు కోర్టు యావజ్జీవ కారాగార శిక్షను విధించగా మరో ఇద్ధరు నిదింతులకు శిక్ష పడటంలో ప్రతిభ కనబరిచిన వరంగల్ కోర్టు అడిషనల్ పబ్లికు ప్రాసిక్యూటర్ యం.సత్యనారయణ, జనగాం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.బిక్షపతి, మామునూర్ ఏసిపి ఏ.నరేష్ కుమార్, పర్కాల ఏసిపి.జె.శివరామయ్య, ఇన్స్‌పెక్టర్ డి.విశ్వేశ్వర్, యం శ్రీనివాస్, తో పాటు కోర్టు కానిస్టేబుళ్ళు పి.మోహన్, యం చంద్రయ్య, ఎస్ .తిరుపతి, కె బానుచందర్లను పోలీస్ కమీషనర్ ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందజేసారు. ఈస్ట్, వేస్ట్ జోన్ల డిసిపిలు వెంకటలక్ష్మి, సీతారాం, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, రమేష్, పాల్గొన్నారు.

## ఎస్‌సీడీ మందుల కిట్లు పంపిణీ

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్ పరిధిలోని ఎస్ఎస్‌కే సేవా సమాజ్‌లో డివిజన్ ప్రజలకు అస్సాంకృత వ్యాధుల నిర్మూలనకై ఎస్‌సిడి మందులు నివారణ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక డివిజన్ కార్పోరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్‌గోపాల్ రావు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమతా, హెచ్‌వీ రమాదేవి, స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు సువార్త, కోమల, ఎంఎల్ఓ రామా రాజేష్ ఖన్నా ఆశ కార్యకర్తలు, పద్మ, గౌసియా, ఎస్ఎస్‌కే సేవా సమాజ్ బృందం, డివిజన్ టీఆర్ఎస్ ముఖ్య నాయకులు శివాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన క్రీస్తుజ్యోతి కళాశాల సిల్వర్‌జూబ్లీ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

క్రీస్తుజ్యోతి కళాశాలలో గ్రాడ్యుయేషన్‌డే, సిల్వర్‌జూబ్లీ వేడుకలు శనివారం అంబరాన్నంటాయి. గ్రామీణ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల విద్యావసరాలను తీర్చడంకోసం ఉత్తర తెలంగాణలో స్థాపించబడిన కళాశాలలో ఒకటైన క్రీస్తుజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (సీజెఐటీఎస్) జనగాం మేనేజ్‌మెంట్



ఆధ్వర్యంలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించింది. 25సంవత్సరాల వసంతోత్సవ సిల్వర్ జూబ్లీ ప్రారంభోత్సవంలో గ్రాడ్యుయేషన్ డే హంగులు పూసుకుంది. మొదటగా కళాశాల స్థాపనకు కారణమైన రెవరెండ్ ఫాదర్ కొలంబోను స్మరించుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వరంగల్-ఖమ్మం డయాసిస్ బిషప్ రెవరెండ్ ఫాదర్ ఉడుముల బాల, హైదరాబాద్ జెఎన్‌టీయు సీపీయు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.తారా కళ్యాణి, వరంగల్ నిట్‌కుచెందిన ప్రొఫెసర్ మధుమూర్తి, ఎ.జాన్‌సాహు, ఎండి.వెర్టిక్రాస్, కళాశాల గత విద్యార్థి విక్రాంత్‌బాబు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్



సౌతాఫ్రికా రీజెన్సీ గ్రూప్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి బిషప్ ఫాదర్ డాక్టర్ ఉడుముల బాల మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి కారకమైన అంశాలలో గ్రామీణ యువ విద్యకీలకమని, గ్రాడ్యుయేట్‌లకు అభివృద్ధి సాధించాలనే స్ఫూర్తిని అభిరుచిగా చేపట్టడంతోపాటు దేశభక్తి ఉండాలని కోరారు. గౌరవ అతిథి ప్రొ.ఎస్.తారక కళ్యాణి, గవర్నింగ్ బాడీ మెంబ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్‌లు సైన్స్, టెక్నాలజీ మూలాలను బలోపేతం చేయు విలువలు జోడించవలెనని, వినూత్న పరిశోధనలను ప్రారంభించాలని సూచించారు. గౌరవ అతిథి అరషారియల్ జాన్‌సాజు మాట్లాడుతూ దేశ ప్రగతి పట్టభద్రుల ఆలోచన విధానంలో ఉంటుందని, వారి విలువలు దేశ అభ్యున్నతికి కీలకమన్నారు. పాత విద్యార్థి విక్రాంత్‌బాబు మాట్లాడుతూ తాను విద్యార్థి దశనుంచి తాను పట్టభద్రుడనై కళాశాలలోనే అతిథికావడం విశేషమని, ప్రతీ పట్టభద్రుడు మరియొక విద్యార్థికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. కళాశాల డైరెక్టర్ రెవ. ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి కళాశాల విజయాలను, విశేషాలను జాబితా చేశారు. 2018-19విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. పరిశోధన కార్యకలాపాలు, కాలేజీ మోడల్ మినియేచర్ వర్క్స్ సందడి చేశాయి. అర్థవంతమైన , వనరులతో కూడిన అభ్యాస స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సిబ్బందికి, విద్యార్థులకు



స్పష్టమైన పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం 145మంది వివిధ ప్రముఖమైన కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధించారని, పట్టభద్రులను అందరిని విశేషంగా ప్రశంసించారు. ప్రతీ విభాగం వారిగా టాపర్లకు పతకాలు, బహుమతులు అందచేశారు. అందరు టాపర్‌లను ప్రముఖులు, అతిథులు అభినందించారు. అత్యుత్తమ ఔట్‌గోయింగ్ విద్యార్థిని ఉదయశ్రీ(సీఎస్ఈ) విభాగం నుంచి ఎన్నికై ప్రముఖులందరి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, కార్యక్రమ సిబ్బంది బి.స్వప్న, సరిత, సంతోష్‌కుమారి, ఎఎస్.రావు, కె.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

రఘునాథపల్లి, ప్రభాతవార్త:

వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కో ఇన్‌చార్జి జెరిపోతుల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్ట్‌పార్టీ జనగామ జిల్లా కో ఇన్‌చార్జి జెరిపోతుల సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా చాలీచాలని అతితక్కువ వేతనంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పనులను చేస్తూ పనిభారం మోస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్న వీవోఏలను ప్రభుత్వ సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించకుండా కనీస వేతనం అందించకుండా సమయపాలన అనేది లేకుండా వీవోఏలతో ప్రతీ పని చేయిస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తూ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. వీఓఏలకు వచ్చే మూడువేల రూపాయల వేతనం ప్రతీనెల కాకుండా ఆరునెలలకు ఒకసారి తొమ్మిది నెలలకు ఒకసారి ఇస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇప్పటికైనా వారి శ్రమను గుర్తించి గ్రామైక్యసంఘాలకు వారు చేస్తున్న సేవలను గుర్తించి వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిచో మందకృష్ణ ఆదిగ ఆధ్వర్యంలో ప్రత్యక్ష



ఉద్యమ కార్యాచరణ చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, జిల్లానాయకులు మచ్చఅబ్బయ్య, రంగు శ్రీనివాస్, తాళ్లపల్లి ఎల్లయ్య, బొట్ల వంశీకృష్ణ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

పాలకుర్తి, అక్టోబరు 29, ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాచర్లసారయ్య అన్నారు. శనివారం రైతుసంఘం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాచేసి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2040లు ఏమాత్రం రైతులకు గిట్టుబాటు కాదని చెప్పారు. కేరళ తరహాలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ చేయాలని అన్నారు. అధిక వర్షభావ వతావరణ పరిస్థితుల రిత్యా దిగుబడి తక్కువగా ఉండి అందువల్ల క్వింటాల్‌కు రూ.15వేల మద్దతు ధర ఇచ్చి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పత్తిపంటలను కొనుగోలు చేయాలని, తేమ పేరుతో గుడ్లకాయలు ఉన్నాయని, గడ్డి ఉందని, గింజ ఎండలేదని ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. చిల్లరకాంటాలనుఅరికట్టాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, పనికర రాజు, వేల్పుల కుమార్, బి.సారయ్య, కె.సమ్మయ్య, నక్కరవి, సాంబాజి, బి.సోమయ్య, బి.యాకయ్య, సోమయ్య పాల్గొన్నారు.

## జడ్చర్లకు తరలివెళ్లిన కాంగ్రెస్‌శ్రేణులు

రఘునాథపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త:

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జూడో యాత్ర మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చేరుకోగా శనివారం మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలిపేందుకు తరలివెళ్లారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేకల నరేందర్ తరలివెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాదె రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో అన్నివర్గాలను ఒకేతాటిపై తెచ్చి నవభారత నిర్మాణాన్ని చేయాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా 3750కిలోమీటర్ల పాదయాత్ర చేయుటకు



నిర్ణయించుకున్న రాహుల్‌గాంధీకి మద్దతు తెలిపేందుకు బయలుదేరడం జరిగిందని అన్నారు. తరలివెళ్లిన వారిలో మండల అధ్యక్షులు కోళ్లరవి, అల్లిబిల్లి కృష్ణ, ముప్పిడి శ్రీధర్, రాజ్‌కుమార్, వేణు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ముగ్గులపోటీలు



జనగామ, అక్టోబరు 29, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జనగామ పట్టణంలోని స్థానిక జడ్పీస్కూల్‌లో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, విశిష్ట అతిథిగా ఎస్ఐ సాయిదివ్య పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ విద్యార్థినిలకు జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భిక్షపతి, నరేందర్‌గౌడ్, ఆర్‌పి బొట్ల సుమలత, పట్టణ మహిళ అధ్యక్షురాలు పల్లవి, బొల్ల స్వప్న, మదారపు సుశీల, తిప్పారపు సునీత, మాధవి,రేణుక, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:



రాబోవు వానకాల వడ్లకొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ, కేంద్రాల ప్రారంభం గురించి ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ఇన్‌చార్జిలతో ఆర్డీవో కృష్ణవేణి ముందస్తు సమావేశం ఏర్పాటుచేశారు. డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమావేశంలో ఆర్డీవో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలతో మాట్లాడుతూ కేంద్రాలకు కేటాయించే స్థలం శుభ్రంచేసి ఉంచాలని తెలిపారు. షెడ్ ఏర్పాటు చేయాలని అందులో కరెంటు ఉండేవిధంగా చూడాలన్నారు. మాయిచర్ మిషన్‌తోపాటు పాడి క్లీనర్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొనుగోలుకేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఏపీఎం కవిత, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీరామ్ చిట్స్‌చేయూత




పాలకుర్తి,అక్టోబరు 29, ప్రభాతవార్త:

బంగారంపై రుణం తీసుకుని ప్రమాదవశాత్తు మృతిచెందిన బాధిత కుటుంబానికి పాలకుర్తి శ్రీరామ్ చిట్స్ బ్రాంచ్ అండగా నిలిచింది. మండలంలోని ఈరవెన్ను గ్రామానికిచెందిన చిన్నాల రమేష్ మండల కేంద్రంలోని శ్రీరామ్‌చిట్స్ బ్రాంచ్‌లో గత ఆరునెలల కింద 1,11,000 గోల్డ్‌లోన్ తీసుకున్నాడని బ్రాంచ్ మేనేజర్ వి.సురేష్ తెలిపారు. ఈ రుణంపై 271రూపాయలు బీమా చేయడం జరిగిందని, రుణ గ్రహీత చిన్నాల రమేష్ గత నెలలో ప్రమాదవశాత్తు మరణించడంతో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు బీమాను వర్తింపచేశారని చెప్పారు. రుణంపై బీమా ఉండడంతో బ్రాంచ్‌లో తీసుకున్న గోల్డ్‌లోను మొత్తం లక్ష 11వేల రూపాయాలు మాఫీ చేసి మృతుడి భార్యమౌనికకు బంగారు ఆభరణాలు శనివారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది శ్రీకాంత్, హరీష్, రాకేష్, రజిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం తగదు

**-సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మల్హర్‌రావు**

**-సమావేశానికి పలు శాఖల అధికారులు డుమ్మా**

**-సభ నిర్వాహణపై మండిపడ్డ సభ్యులు**



*మల్హర్‌రావు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం తగదని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. ఒడలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎంపిపపి చింతలపల్లి మల్హర్ రావు అధ్యక్షతన శనివానం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జెడ్పీటీసీ ఐత కోమల, వైస్ ఎంపిపి బడితెల స్వరూప, పశువైద్యాధికారి జగపతిరావు, ఎంపిఓ విక్రమ్, పిఆర్ ఏఈ అశోక్, ఏఓ మహేష్ యాదవ్, ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ ఏఈ,డిఈలు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్పంచ్‌లు స్వరూప, రాజు నాయక్, కో-ఆప్షన్ సభ్యులు ఆయూబ్ ఖాన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## టిఆర్ఎస్ ఎడ్లపల్లి మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

*మల్హర్‌రావు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో మండల అధ్యక్షురాలు చంద్రకళ ఆధ్వర్యంలో శనివారం టిఆర్ఎస్ ఎడ్లపల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షురాలుగా రౌతు గంగమ్మ, ఉపాధ్య క్షురాలుగా పోషమ్మ, సుగుణ, ప్రధాన కార్యదర్శిగా శంకరమ్మ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ రాజేశ్వర్ రావు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అక్కినేని సుమన్, వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపిని సందర్శించిన సెంట్రల్ కోల్ కంట్రోలర్

*మల్హర్‌రావు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1 బొగ్గు గనిని కోల్‌కత్తా సెంట్రల్ కోల్ కంట్రోలరన డికె జా, మైనింగ్ మేనేజర్ సమ్రాట్ దత్త తాడిచర్ల ఓసిపిని శనివారం సందర్శించారు. ఓపెన్‌కాస్ట్ బొగ్గు గ్రేడ్ డిక్లర్ కొరకు కోల్ శాంపిల్స్ సేకరించి నాణ్యతను పరిశీలించారు. కాగా 2022సంవత్సరానికి గాను మూడవసారి బొగ్గు నాణ్యతను పరిశీలించినట్లుగా అధికారులు తెలిపారు. వారి వెంట టియస్ జెన్‌కో మేనేజర్ మోహన్ రావు, ఎస్ఈ వసంత్ రావు, ఏఎమ్మార్ మైనింగ్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనీయర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సరోత్తం, సర్వే డిజిఎం జెన్‌కో, ఏఎమ్మార్ అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని యత్నారం గ్రామానికి చెందిన పులియల సమ్మయ్య గత వారం రోజుల క్రితం అకాల మరణం పొందగా శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు పరామర్శించి, ఆర్ధిక చేయూతనందించారు. అదేవిధంగా మరికొందరు బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడెం సుగుణ, నాయకులు రాజేందర్, కిష్టయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పెన్సిల్ ఆర్ట్ ఫోటో బహూకరణ

**-పెన్సిల్‌తో కృష్ణ మాదిగ ఫోటోను గీసిన చిలుక భరత్**

**-భరత్‌ను అభినందించిన మంద కృష్ణ మాదిగ**

*ధర్మసాగర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



పెన్సిల్‌తో మంద కృష్ణ మాదిగ ఫోటోను ఆర్ట్ వేసిన, ఆర్టిస్ట్ చిలుక భరత్ హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను కలిసి ఆర్ట్ వేసిన చిత్రాన్ని బహూకరించారు. శనివారం ఎమ్మార్పిఎస్ జిల్లా కో ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో చిలుక భరత్, ధర్మసాగర్ మండల నాయకులు పలువురు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి చిత్ర కళాకారుడు చిలుక భరత్ గీసిన మందకృష్ణ చిత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ట్ బాగుందని చిలుక భరత్‌ని మందకృష్ణ మాదిగ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్, మండల ఇంచార్జ్ బొడ్డు శాంతి సాగర్, నాయకులు కొట్టే కళ్యాణ్, మాచర్ల బాబు, చిలుక రాజు, బొడ్డు ప్రమోద్, చిలుక రాఖేష్, బొందుగుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

*మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని స్తంభంపల్లి(పిపి) జిపి పరిధిలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ మహిళ కమిటీని ఎన్నుకున్నారు. పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ-రాకేషఖ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షురాలిగా ప్రేమలత, ఉపాధ్యక్షురాలిగా మారుతి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీతో పాటు మరికొంత మంది సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు, లచ్చన్న, రాజు, శేఖర్, సడవలి, శేఖర్, రాములు, శ్రీనివాసు, నరేష్, జనమూర్తి, పోషమల్లు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

*మల్హర్‌రావు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలో నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు.. శనివారం కార్తీక మాసం, నాగుల చవితి సందర్భంగా మండలంలోని కొయ్యూరు నాగులమ్మ ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. పుట్టలో పాలు పోసి కొబ్బరికాయాలు కొట్టి తమ కోర్కెలను తీర్చాలని నాగదేవతను కోరుకున్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**-ఒకరికీ తీవ్ర గాయాలు**

*రేగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని చిన్న బస్టాండ్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనగా ఒకరి పరస్థితి విషమంగా మారడంతో 108లో పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## నాగమయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు

*హాసన్‌పర్తి అక్టోబర్ 29ప్రభాతవార్త:*

నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని హసన్‌పర్తి మండలం 66వ డివిజన్ లో శనివారం నాగమయ్య దేవాలయంలో ఆలయ నిర్వహకులు వీసం పాపిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్పోరేటర్ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభులు గురుమూర్తి శివన్న నాగేంద్ర స్వామి వారికి పురోహితులు రమేష్ శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వీరిలో పాటు పురోహితులు వెంకటేశ్వర్లు, బాలాజీ, రవి, సాయి, మహేందర్ రెడ్డి, రమేష్, స్థానిక ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



చండూరు మండలం బండారిగడ్డ గ్రామం వద్ద మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ హాజరుకాకన్ను భారీ బహిరంగ సభాస్థలి ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్సీ టి. రవీందర్ రావు, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తోట హరీష్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రెడ్డి కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ

*భూపాలపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డి కాలనీ 30వ వార్డులో స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను సీఐ చిలుక రాజిరెడ్డి శనివారం ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు రెడ్డికాలనీ రోడ్ నెంబర్ 2లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐ రాజిరెడ్డి హాజరై 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంకు వార్డు కౌన్సిలర్ మాడ కమలలక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా సీఐ కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడారు. కాలనీవాసులు వార్డు కౌన్సిలర్ సహకారంతో సీసీ కెమెరాలను



స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవటం పట్ల అభినందించారు. కాలనీలో దొంగతనాల నివారణతో పాటు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, పట్టణంలోని ఇతర కాలనీలు సైతం రెడ్డికాలనీని ఆదర్శంగా తీసుకోని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి, కాలనీ పెద్దలు మారం కొమురయ్య, మందల వెంకట్‌రెడ్డి, తాళ్ల రాంచందర్‌రెడ్డి, కట్కూరి నరసింహారెడ్డి, గీట్ల మల్లారెడ్డి, ఈగ రవికిరణ్, లంబు జనార్ధన్‌రెడ్డి, బొడ్డు అశోక్, దయ్యాల రాజయ్య, మంజునాథ శ్రీనివాస్, పల్నాటి రవి, శంకర్, రాజు, సతీష్, గురువరెడ్డి, రాజయ్య, సంపత్, తిరుపతి, అనిల్, శివ, శశి, సదానందం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిస్మిస్ కార్మికులకు వైద్య సదుపాయం కల్పించాలి

*భూపాలపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



సింగరేణిలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మిక కుటుంబాలకు సింగరేణి ఆసుపత్రిలో వైద్య సేవలను అందించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సిపిఆర్ఎంఎస్ ద్వారా పదవి విరమణ చేసిన కార్మికులు, వారి భార్యలకు సింగరేణి ఆసుపత్రితో పాటు కార్పోరేట్ వైద్యంను అందించుటకు మెడికల్ కార్డులను అందజేయటం జరిగిందని అన్నారు. ఇందుకోసం వారి నుండి కొంత మొత్తంను తీసుకోవటం జరిగిందని అన్నారు. అదే విధంగా సిపిఆర్ఎంఎస్‌లో మార్పులు చేసి డిస్మిస్ అయిన కార్మికుల కుటుంబాలకు సైతం వైద్య సౌకర్యం అందించాలని కోరారు.

## విద్యుత్ వైరు తెగిపడి లారీ దగ్ధం

*భూపాలపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*

ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగిపడటంతో ఓ లారీ దగ్ధమైన సంఘటన గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శనివారం జరిగింది. చెల్పూర్ గ్రామ పరిసరాల్లో 353 జాతీయ రహదారిపై ఏపి 24-9671 నెంబర్ గల లారీ రోడ్డుపై వెళుతుండగా ఒక్కసారిగా కరెంట్ వైర్లు తెగిపడి నిప్పు చెలరేగి మంటలు అంటుకున్నాయి. ఈ సంఘటనలో లారీ టైర్లు పూర్తిగా ధ్వంసం అయి లారీ కాలింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వటంతో మంటలను అదుపులోకి తీసుకోచ్చారు.

## చెంచుపల్లి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

*రేగొండ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని రేగొండ మండలంలోని చెంచుపల్లి గ్రామానికి చెందిన వృద్ధులకు స్థానిక ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా చెంచుపల్లి గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజరామదాసు, రవి, రాజు, రాజయ్య, సమ్మలు పాల్గొన్నారు.

## గుంతులు పూడ్చిన పోలీసులు

*రేగొండ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



నవంబర్ 7 నుండి 10వ తారీఖు వరకు రేగొండ మండలంలోని తిరుమలగిరి బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సమీపంలో రోడ్డు మరమ్మతు పనులను చేపట్టారు. గుంతలు పడిన రోడ్డుపై మొరం పోసి చదును చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతోష్, ఉపసర్పంచ్ రాజు, కారోబార్ బ్రహ్మం, పంచాయతి కార్యదర్శి రాజయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు భోదనోపకరణాలను ఉపయోగించాలి

*భూపాలపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



ఉపాధ్యాయులు భోదనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు భోదన సాగించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాజేందర్ అన్నారు. జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, కాంప్లెక్స్ నోడల్ అధికారులు, నోడల్ అధికారులకు మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి ఇందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకొని భోదించాలన్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు తొలిమెట్టు కార్యక్రమం అన్ని పాఠశాలల్లో ఈ సంవత్సరానికి పూర్తి స్థాయి లక్ష్యాలను చేరుకోవాలని, వెనుకబడిన పిల్లలను గుర్తించి ఉపాధ్యాయులు అందరూ భాధ్యతగా పంచుకోవాలని సూచించారు. వాచకాల ఆధారంగా, ప్రణాళిక బద్దంగా, శాస్త్రీయ భోదన వ్యూహాల ద్వారా విద్యా భోదన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ లక్ష్మణ్, కుసుమ క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి

*భూపాలపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని, నిషేదిత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే వారికై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారంకు చర్యలు చేపట్టాలని, సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోకుండా యువతను జాగృతం చేయాలన్నారు. అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు పెద్దన్నకుమార్, సిహెచ్‌రాజిరెడ్డి, వాసుదేవరావు, జానీ నర్సింహులు, అజయ్, జితేందర్‌రెడ్డి, పులి వెంకట్, రంజిత్‌రావు పాల్గొన్నారు.



## నేడు ఉచిత వైద్య శిబిరం

*రేగొండ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



రేగొండ మండలంలోని నిజాంపల్లి గ్రామంలో డాక్టర్ అచ్చ అక్షిత గత కొద్ది రోజుల క్రితం వివిధ కారణాలతో మృతి చెందగా వారి జ్ఞాపకార్థం కొరకై ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించటం జరుగుతుందని డాక్టర్ అచ్చ లింగమూర్తి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన్ ఆసుపత్రి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ల, షుగర్, బీపీ, దంత సంబందిత వ్యాదులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రంధాలయ చైర్మన్‌కు సన్మానం

*భూపాలపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌ను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం పట్టణ కార్యదర్శి సెగ్గెం దినేష్ మాట్లాడుతూ విద్య అవగాహన ఉన్నటువంటి బుర్ర రమేష్‌కు గ్రందాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం కల్పించటం హర్షనీయమని అన్నారు. విద్యావంతుడైన బుర్ర రమేష్‌కు అవకాశం కల్పించిన భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల రాజేష్, శివ, సోను, జాడీ నితిన్, నవీన్‌రెడ్డి, ప్రవీణ్‌యాదవ్ పాల్గొన్నారు.

## సైడు కాల్వల పనులకు శంకుస్థాపన

*కోల్‌బెల్ట్, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సుభాస్‌కాలనీ 17వ వార్డులో సైడు కాల్వల నిర్మాణం కోసం శనివారం స్థానిక కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహకారంతో విడుదల అయిన నిధులతో రూ. 5 లక్షల సైడు కాల్వలను నిర్మించటం జరుగుతుంది. బీసీ సెల్ అర్బన్ అధ్యక్షుడు మక్క బాలరాజు, సీనియర్ నాయకులు చందుపట్ల వెంకట్‌రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, పొన్నం లత, గుర్రాల రామస్వామి, పుల్యాల ఒదెలు, పొన్నం మొగిలి, అప్పయ్య, రాజయ్య, పొదుగు రంగయ్య, కొండపాక శివ, అనసురి గణేష్, తిరుపతి, కాంట్రాక్టర్ జాడి తిరుపతి పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి



మండల నాయకులు బత్తుల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా నేడు హైద్రాబాద్‌లోని

**కురవి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని డోర్నకల్ నియోజక వర్గ టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ పిలుపు మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల నాయకులు బత్తుల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా నేడు హైద్రాబాద్‌లోని షాద్‌నగర్‌కు రానున్న నేపథ్యంలో డోర్నకల్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల శ్రీనివాస్, రంగన్న గౌడ్, మాలోత్ హరిలాల్, వెంకన్న, గాదె వీరభద్రం, గుగులోతు నవీన్, చందూలాల్, అవినాష్, లక్ష్మయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## నలంద డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**




విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించుట కొరకు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని నలంద డిగ్రీ కళాశాల కరసాప్రెండెంట్ డోలి సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గమ్యం లేని ప్రయాణం, లక్ష్యం లేని చదువు వ్యర్థమన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను నేర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. అదేవిధంగా నైపుణ్య విద్యను నేర్చుకొని ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విదార్థులు నాటకాలు, నృత్యాలు వేసి అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బుర్ర గోవర్ధన్, అధ్యాపకులు రవి, రమేష్, వేణు, ఉప్పలయ్య, నరేష్, రాజు, ప్రసాద్, తిలక్, పాషా, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ 14వ వర్ధంతి వేడుకలు




**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐయు పార్టీ వ్యవస్థాపకులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్ధికాయల ఓంకార్ 14వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుండి 31 వరకు పక్షోత్సవాలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులౌ నిజాం నవాబు సర్కారు సైన్యాలు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత తెలంగాణ మహోత్తర పోరాటంలో ఆయన పాల్గొని అనేక గ్రామాలలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలను నిర్వహించిన నాయకుడన్నారు. అదేవిధంగా ఐదుసార్లు నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి ఆదివాసి గిరిజనులు గిరిజనేతరుల రైతులు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాలను నిలదీసి తమ హక్కుల కోసం పోరాటం చేసిన వీరయోధుడని, ఆయన స్ఫూర్తితో మనమందరము ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నూకల ఉపేందర్, జాటోత్ బిచ్చు నాయక్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు బ్రెడ్స్ పంపిణి

**కేసముద్రం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
స్థానిక లయన్స్‌క్లబ్ కోశాధికారి బొప్పిడి రామ్మోహన్‌రెడ్డి కూతురు జన్మదినం సందర్భంగా పట్టణంలోని ధనసరి రోడ్డులో ఉన్న క్రైస్తవ హాస్టల్ విద్యార్థులకు రూ.10వేల విలువ గల బ్రెడ్‌ప్యాకెట్లు, బిస్కట్లు, పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు లక్కాకుల సత్యనారాయణ, డాక్టర్ చంద్రశేఖర్, ఎర్నం శ్రీరాములు, నాగేశ్వరచారి, చింత కర్ణాకర్, మారం సమ్మిరెడ్డి పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ పరీక్షపత్రంలో తప్పులను సరిచేయాలి



**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 28న నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షపత్రంలో 8 తప్పులు దొర్లాయని వాటిని వెంటనే సరిచేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. శనివారం మాట్లాడుతూ అక్టోబర్ 21న ప్రకటించిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలలో దొర్లిన తప్పులతో వేలాదిమంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. వాటిని వెంటనే సరిచేయాలన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యుద్ద ప్రాతిపదికన నష్టపోయిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలు రాసిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అద్యక్షులు ఇరుగు అనిల్, యాకయ్య, దేవేందర్, వీరన్న, యాకాంబ్రం, పాల్గొన్నారు.

## సాహస బాలురకు సన్మానం



**కేసముద్రం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
కారు బావిలో పడిన సంఘటనలో ఒక చిన్నారితో సహా ముగ్గిరిని కాపాడిన స్థానిక విద్యార్థులు రంజిత్, సిద్దులను సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కేసముద్రం-మహబూబాబాద్ బైపాస్ రోడ్డు గుండా ఈనెల 28 రాత్రి వెళుతున్న కారు ప్రమాద వశాత్తు పక్కనే ఉన్న వ్యవసాయబావిలోకి దూసుకుపోయిన సమయంలో అక్కడే ఉన్న రంజిత్, సిద్దులు సాహసం చేసి బావిలోకి దూకి రక్షణ చర్యలు చేపట్టిన విశయం తెలిసిందే. స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తూ హాస్టల్‌లో ఉంటున్న ఈ విద్యార్థులు చేసిన సాహసం వల్ల రెండేళ్ల చిన్నారితో పాటు తల్లి, కారు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. తమకు గాయాలవుతున్నా పట్టించుకోకుండా బావిలో పడిన వారిని రక్షించేందుకు విద్యార్థులు చూపిన తెగువను పట్టణంలోని ప్రతి ఒక్కరు ప్రశంసించారు. ఈమేరకు సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఈ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరి సాహసాని ్న ప్రభుత్వం గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల నాగమణిశివకుమార్, వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, బిర్రు వెంకన్న, మిట్టగడపల ఆనందం, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రేణికుంట్ల సుధాకర్, సోమారపు మదార్ పాల్గొన్నారు.




## గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**మరిపెడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఉప ఆరోగ్య శాఖాధికారి, మాతా శిశు ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా॥ ఉమాగౌరి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలలకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీలు తప్పనిసరిగా తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా వ్యాధులు దరి చేరకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఐరన్, ఫోలిక్ ఆసిడ్, కాల్షియం మందులు ప్రతి గర్భిణీ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, వైద్యులు సతీష్, హారిక, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని కలిగి ఉండాలి



**మరిపెడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్నవారిని ఆదుకునే సేవాగుణాన్ని కలిగి ఉండాలని మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ సర్పంచ్ జినక మణి ఇద్దయ్య అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బాలవికాస స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనాధలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ పేదలకు, అనాధలకు చేస్తున్న సేవలు వర్ణనాతీతమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ మండల కో ఆర్డినేటర్ జి. ఉపేంద్ర, వి. కృష్ణమూర్తి, భద్రయ య్య, రేఖ వెంకటేశ్వర్లు, కిషన్, వెంకన్న, లింగమూర్తి, ఎం. భద్రయ్య, నీల, పద్మ, లలిత, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

**కురవి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



అనారోగ్యంతో బాధపడుతూ బాధను భరించలేక ఒక మహిళ తన ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలోని తిరుమలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై రాము నాయక్ తెలిపిన వివరాల ప్రకారం కురవి మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన కొత్త సైదమ్మ (50) గత సంవత్సర కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంటరి జీవితాన్ని భరించలేక తన ఇంట్లోని రేకుల షెడ్డుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారమివ్వడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందచేశారు. మృతురాలికి భర్త వీరన్న, ఒక కూతురు ఉన్నారు. కూతురు కందునూరి రజిత ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఆంజనేయస్వామికి బంగారు కళ్లు బహూకరణ



నెల్లికుదురు,అక్టోబర్ 29,ప్రభాతవార్త

మండలంలోని తారాసింగ్‌బావి ఆభయాంజనేయస్వామికి మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన భక్తులు తాడూరి వెంకటేశ్వర్లునాగమ్మ, సంపత్‌రాణి దంపతులు రూ.10వేలతో తయారుచేయించిన బంగారుకండ్లను స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి చేతుల మీదుగా స్వామివారికి శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెరాస మండలపార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, వైస్‌ఎంపిపి జెల్ల వెంకటేష్, పిఏసిఎస్ శ్రీరామగిరి ఛైర్మన్ గుండా వెంకన్న, తొ ర్రూరు ఎంఏసీ వైస్‌ఛైర్మెన్ విజయ్‌యాదవ్, నాయకులుయాసంరమేష్, ఎంపిటీసి ఫోరంమండల అధ్యక్షులు బతి ్తనిఅనీల్, సర్పంచ్‌లు బొడ్గం సోమేశ్వరీచంద్రారెడ్డి, జయపాల్‌రెడ్డి, యాదవసంఘం మండలఅధ్యక్షులు బొల్లు లింగమూర్తి, మునిగంటి కుమార్, దాసరి ప్రకాష్, వీరభద్రం, నితిన్, వెంకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మేఘన



పెద్దవంగర,అక్టోబర్ 29,ప్రభాతవార్త

రెక్కాడితే కానీ డొక్కడని చిన్న వ్యవసాయ కుటుంబం.మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన మంజుల-గంగధార్‌లకు ఒక కుమారుడు,ఒక కూతురు మేఘన.పేదరికాన్ని చూసి వారు కృంగి పోలేదు.ఇద్దరిని మొదటి నుంచి ప్రైవేట్ స్కూల్లలో చదివించారు.మేఘనను గత సంవత్సరం ప్రభుత్వ మైనారిటి రెసిడెన్సియల్ పాఠశాలలో సీటువస్తే హస్టల్‌లో పంపించారు.ఆటలతో జీవితం మారుతుందని ప్రోత్సహించిన తండ్రి గంగాధర్ మాటను,నమ్మకాన్ని హాకి ఆటతో నిలబెట్టింది.చిన్న వయసులో ఆమెకు పాఠశాలలో హాకీ ఆట ఆకర్షించింది.అక్కడి గురువుల సహకారంతో సాధన చేసి రాటుదేలింది.ఆటపై పట్టు దక్కించుకుని ప్రావీణ్యం సాధించింది.మండల స్థాయిలో రాణించింది.జిల్లా స్థాయిలోనూ దూకుడు ప్రదర్శించి వెలుగులోకి వచ్చింది.నిజామబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఆడే అవకాశాన్ని అందుకుంది.ఒలింపిక్స్‌లో పాల్గొనడంతోపాటు దేశం కోసం పతకం సాధించడమే నా లక్ష్యం అంటోంది మేఘన.దీంతో పాటు ఐపిఎస్ అధికరిణి కావాలని చిన్నప్పటి నుంచి కలలు కంటున్నా.ఆ ఆశయాన్ని అందుకోవడానికి కృషి చేస్తా.తల్లిదండ్రుల పేరును నిలబెడతానని మేఘనను పలకరించిన 'ప్రభాతవార్త'తో తన మనసులో మాటను చెప్పుకొచ్చింది.

# అందని ద్రాక్షగా డబుల్‌బెడ్ రూం ఇండ్లు

## మంత్రి నియోజకవర్గంలో పరిస్థితి ఇది



తొర్రూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గత ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించింది.ఐనా ఇప్పటివరకు తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సుమారు 125 ఇళ్లు నిర్మాణం కాకపోవడానికి కారకులెవ్వరని విమర్శలు వస్తున్నాయి.రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వంత నియోజకవర్గంలోనే అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉండడానికి కారణం కాంట్రాక్టరుకు సకాలంలో ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే నిధులను చెల్లించకపోవడమే కారణమా లేక అధికారుల పర్యవేక్షణ లోపమా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను నాణ్యతతో చేపట్టకుండా కాంట్రాక్టరు నామమాత్రంగానే చేపడుతున్నారని ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కువ సంవత్సరాలు ప్రజలకు ఉపయోగం లేకుండా ఉంటాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే అధికారుల నిర్లక్ష్యం కా ంట్రాక్టు అలసత్వం కారణంగా నామమాత్రం నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకోవాలని ఆలోచనతో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. డబుల బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం ఆలస్యమవటానికి కారణం కాంట్రాక్టర్‌కు ఇచ్చే కొంత మంది అధికారులకు చేతివాటం అందకపోవడమే కారణమా అనే వాదనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



చిన్నగూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండల సర్వసభ ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపి వల్లూరి పద్మ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి గైర్హాజరైన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, వైద్యాధికారి కర్ణాకర్, కోఆప్షన్ సభ్యులు మోసిన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



పెద్దవంగర, అక్టోబర్ 29,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని యంపిపి ఈదురు రాజేశ్వరిఐలయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని చిట్యాల గ్రామానికి చెందిన కట్కూరి సోమలింగంకు రూ.60వేలు,గుంటక పద్మకు రూ.40వేలు,లలితకు రూ.22 వేల 5 వందల రుపాయల చెక్కులను ఆమె అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పోరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఆపదలో ఉన్నా ప్రతి ఒక్కరిని ఆపన్న హస్తాన్ని అందిస్తూ పేదలకు అండగా నిలుస్తురన్నారు. మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,గ్రామ పార్టీ ఉపాధ్యాక్షుడు హరిష్, ప్రధాన కార్యదర్శి పరమేష్, నాయకులు సుదర్శన్, సోమయ్య, యాకయ్య, వెంకటయ్య, రాములు, మహేష్, దేందర్, చందర్, మధు, సోమనర్శయ్య, ముత్తయ్య, వెంకటసోములు, స్వామి, స్వాతి, రేణుక, పుల్లయ్య పాల్గోన్నారు.

# ఘనంగా నాగులచవితి వేడుకలు

తొర్రూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నాగుల చవితి పండుగను పురస్కరించుకొని పట్టణంతో పాటు మండల ప్రజలు వేకువజామునే శివాలయానికి వెళ్లి భక్తిశ్రద్దలతో పుట్టలో పాలు పోసి మరియు పసుపు, కుంకుమతో పాటు గుడ్లు నాగేంద్ర స్వామికి నమర్పించారు. శనివారం మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ఉన్న మహిళలు పెద్ద ఎత్తున దేవాలయాలకు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



తమ కోరికలు తీరిన వారు ముడుపులు చెల్లించుకున్నారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని వేడుకుంటూ నాగదోషాలు నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. దీర్ఘకాలికంగా సంతానం లేనివారు నాగేంద్ర స్వామిని పూజిస్తే పుట్టబోయే సంతానానికి నాగ అని కలిసి వచ్చే విధంగా పేరు పెట్టుకుంటామని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపారపు నాగేశ్వరరావు, చకిలేల నాగరాజు, కల్లూరి నాగేంద్రాచారి, దారా నాగశివ ప్రసాద్, వి. నాగేశ్వరరావు, మహిళలు, పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు

పెద్దవంగర, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తొర్రూర్ ఆర్టీసీ డీపోమేనేజర్ పరిమళ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గట్లకుంట గ్రామంలో శనివారం ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని సూచించారు.అంతకుముందు స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్ గ్రామస్థులతో కలిసి తొర్రూర్ నుండి ఉదయం, మధ్యాహ్నా, సాయంత్రం వేళల్లో కోడకండ్లకు, హైదారాబాద్‌లకు బస్సు సౌకర్యం కల్పించి, స్కూల్, కాలేజీలకు పోయే విద్యార్థులకు



న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ ముక్తార్ పాషా,వార్డు సభ్యులు ముత్తినేని సోమయ్య, గ్రామస్థులు పూర్ణచందర్,స్వామి,చంద్రయ్య,మల్లేశం పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఆర్‌అండ్‌బి రోడ్లు

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

దంతాలపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని ఆర్‌అండ్‌బి రోడ్ల దుస్థితి మరీ అధ్వాన్నంగా మారిందని ప్రయాణీకులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రం నుడి కుమ్మరికుంట్ల, వేములపల్లి, బీరిసెట్టిగూడెం, మరిపెడ వైపు వెళ్లే హైవే రోడ్డుతో పాటు పలు గ్రామాల అంతర్గత రోడ్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా, గుంతల మయంగా మారిందన్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణీకులు ఈ మార్గం ద్వారా ప్రయాణం చేస్తున్నారు. ఇదే క్రమంలో తమ తమ గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే వ్యాపారులు, విద్యార్థులు, వాహనదారులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయవలసివస్తుంది. రోడ్లు గుంతలు పడి ఉండడం వలన ఎప్పుడు ఎటువంటి ప్రమాదం వస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అట్లే రాత్రి వేళల్లో వాహనదారులు తమ పనులను ముగించుకొని మండల కేంద్రం నుండి వారి ఇళ్లకు చేరుకోవాలంటే ఇదే మార్గం గుండా రావాలి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రోడ్డు పరిస్థితిని మెరుగుపర్చాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## పనిగంటలు తగ్గించాలంటూ నిరసన



గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గురుకులాల్లో బోధనా సమయాన్ని మార్చాలని, పని గంటలను తగ్గించాలని మండలంలోని మర్రిమిట్ట శివారులో ఉన్న జో ్యతిరావుపూలే బిసి బాలికల గురుకులం బోధనా సిబ్బంది డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం ఆ గురుకులంలో భోజన విరామ సమయంలో సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. టిఎస్‌యుటిఎఫ్ పిలుపులో భాగంగా గురుకులం బోధనా సిబ్బంది ప్లకార్డులు చేత పట్టుకొని తమ డిమాండ్లను ప్రదర్శించారు. 'ఇరుకుల భవనాలు-ఉరుకుల జీవితాలు', 'ఒత్తిడి ఒడిలో బడులు-ఇరుకుల భవనాలతో ఇడుములు' అంటూ రాసి పెట్టిన ప్లకార్డులను కూడా ప్రదర్శించారు. జిల్లాలో ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన ఓ జో ్యతిరావుపూలే గురుకుల విద్యార్థినులను కూడా అక్కడ భవనం అందుబాటులో లేని కారణంగా ఇక్కడి గురుకులానికి పంపించిన నేపథ్యంలో ఏర్పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా సిబ్బంది ఈ విధంగా తమ ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలిసింది. పాఠశాల సమయాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు సవరించాలని, అతిథి ఉపాధ్యాయుల దసరా సెలవుల వేతనం చెల్లించాలని, గురుకుల ఉపాధ్యాయుల పనిభారం తగ్గించాలని వారు డిమాండ్ చేసారు.

## భారత్‌జోడో యాత్రకు తరలిరండి

గంగారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రలో పాల్గొనేందుకు ఈనెల 31న మండలంలోని పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలి రావాలని గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారత్‌జోడో యాత్ర ఈనెల 23న తెలంగాణాలో ప్రవేశించగా ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి నాయకురాలు డాక్టర్ సీతక్క పిలుపు మేరకు మండలం నుండి ఈనెల 31న హైదరాబాద్‌కు తరలి వెళ్లియా త్రకు మద్దతు తెలపాలని అన్నారు. దేశంలో ప్రజా సమస్యలపై, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకువెళ్లే లక్ష్యంతో ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా చేపట్టిన ఈ యాత్ర విజయవంతంగా కొనసాగుతున్న క్రమంలో తెలంగాణాలో కూడా విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎంపిపి విజ్ఞప్తి చేసారు. గంగారం మండలానికి చెందిన పార్టీ శ్రేణులు ఈనెల 31న ఉదయం 7 గంటలకే కొత్తగూడ మండల కేంద్రానికి చేరుకొని అక్కడి నుండి ర్యాలీగా తరలి వెళ్లాలని కోరారు.

## తుడుందెబ్బ 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

కొత్తగూడ అక్టోబర్ 29 ప్రభాతవార్త



నవంబర్ 15, 16న జరిగే తుడుందెబ్బ 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన హక్కుల చట్టాల అమలు,కొరకు 1996 సంవత్సరంలో ఏర్పడిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అహర్నిశలు నిర్విరామంగా పోరాడుతోందన్నారు. ఇప్పటికి 27 సంవత్సరాలు పూర్తి చేసుకోని ఆదివాసీ ప్రజల పక్షాన తుడుందెబ్బ పోరాడుతోందన్నారు. ములుగు జిల్లా మేడారంలో నవంబర్ 15,16 తేదిల్లో జరిగే 8వ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బూర్క యూదగరి, జిల్లా అధ్యక్షులు మల్లెల రాము, సువర్ణపాక వెంకటరత్నం, గంగారం, కొత్తగూడ అధ్యక్షులు ఈసం నాగేశ్వర్‌రావు, బండ సమ్మయ్య, పొడుగు సురేష్, వీరస్వామి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయంలో నాగులచవితి



గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గూడూరులోని సనాతన శివాలయంలో నాగుల చవితి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆరోజు ఉదయం నుండే ఆవు పాలతో గుడికి చేరుకున్న భక్తులు నాగదేవత విగ్రహానికి అభేషాకాలు నిర్వహించారు. భక్తిప్రపత్తులతో నాగదేవతకు మొక్కుకున్నారు. ఆలయ అర్చకుడు నాగుల చవితి సందర భ్ంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఆలయ గోడకు సహజంగా ఏర్పడిన పెద్ద పుట్టకు కూడా పసుపు కుంకుమలతో మహిళా భక్తులు పూజలు చేసారు. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరోజంతా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం యదావిధిగా ఆలయంలో ఆకాశ దీపాన్ని ఆవిష్కరించి మహాశివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు.

## ఆదివాసులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది సవితి ప్రేమ

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు వేములపల్లి,అవునూరి మధు




కొత్తగూడ అక్టోబర్ 29 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులపై సవితి ప్రేమ చూపెడుతున్నారని సీపీఐ(ఎంఎల)న్యూడెమోక్రసీ నేతలు వేములపల్లి వెంకట్రామయ్య,ఆవునూరి మధులు విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో 400 మందితో భారీ ర్యాలితో కేంద్ర ప్రభుత్వం తీసుకోస్తున్న అటవి సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ నిర్వహించిన సదస్సులో పాల్గొని వారు మాట్లాడారు. అటవి ఉత్పత్తులను దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు. అటవి సంపద మీద ఆదివాసులకే హక్కులు ఉన్నాయని వాటిని నీరుగారేందుకే కొత్త నియమాలకు శ్రీకారం చుట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పోడుభూములకు పారదర్శకంగా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారి వ్యవస్థకు బానిసలుగా మారాయని అన్నారు. పోడు భూముల జోలికి అటవి శాఖ అధికారులు వస్తే తిరుగుబాటు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పెసా కమిటీ 1/70 చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసులను అడవికి దూరం చేసే కుట్రను ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు కలిగిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఆదివాసీ ప్రజానికం తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల వెంకన్న, పుల్లన్న, పెనక వెంకన్న, తుడుందెబ్బ నాయకులు ఆగబోయిన రవి, రాజు, భూర్క యాదగిరి, లింగయ్య, సక్కు, బాబు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

కొత్తగూడ అక్టోబర్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రంలో విద్యావనరుల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వేంపల్లి రమేష్ గత నెలలో ప్రమాదవశాత్తు కిందపడడంతో వెన్నుపూస ఎముకలు విరిగిపోవడంతో ఆర్థిక స్తోమత లేక కుటుంబం మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధ్యాయ సంఘాలు రూ.46821 ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ప్రతిఒక్కరు అతనికి ఆర్థికసహాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు డీటీఎఫ్, యూటీఎఫ్ ,పీఆర్‌టీయూ, టీపీఎఫ్ఈ, ఏటీఎఫ్, టీడబ్ల్యూటీయూ, చాట్లపొట్టయ్య, కల్తి ఎల్లయ్య ,శ్రీరాములు, వేణు, వీరస్వామి, లక్ష్మయ్య, సాంబయ్య, చంద్రయ్య, రాంచందర్,మహేందర్ ఉన్నారు.




## ఎన్డీ ఆధ్వర్యంలో సంస్మరణ సభలు



గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 9 వరకు జిల్లాలో నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని అయిలయ్య కోరారు. ఈమేరకు శనివారం మండలంలోని మచ్చర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్మరణ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నవంబర్ 3న మచ్చర్ల గ్రామంలో చిన్నం కోటి, రాసూరు యాకన్న సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, కొట్టెం అచ్చయ్య, జోగ రణధీర్, అడ్డూరి వెంకన్న, కాడెబోయిన నర్సయ్య, రామనాదం, సాంబయ్య, యుగంధర్, బుచ్చిరాములు, సురేందర్, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

## వార్షిక వెరిఫికేషన్ సర్టిఫికెట్లు అందజేయాలి

గూడూరు, ప్రభాతవార్త



గూడూరు సబ్ ట్రెజరీ కార్యాలయ పరిధిలోని మండలాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు వార్షిక వెరిఫికేషన్ సర్టిఫికెట్లు అందజేయాలని ఎస్టీఓ ఎండి రఫీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు తమ సర్టిఫికెట్లను నవంబర్ 1 నుండి తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. సర్టిఫికెట్లతో పాటు పెన్షనర్ల తాజా పాస్‌పోర్టు సైజు ఫోటోలు సంబంధిత బ్యాంకు అధికారులు లేదా ఎవరైనా రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ అధికారులతో అటెస్టెడ్ చేయించినవి జతచేయాలని కోరారు. తమ సర్టిఫికెట్లను ప్రత్యక్షంగా లేదా పోస్టు ద్వారా పంపించాలని, అలా వీలు పడని వారు టి-యాప్ ఫోలియో ద్వారా కూడా పంపించవచ్చుని, మీసేవ కేంద్రాల్లో ఆధార్ కార్డులను ఉపయోగించి బయోమెట్రిక్ విధానం ద్వారా కూడా సమర్పించవచ్చని ఎస్టీఓ తెలిపారు. ఈ ప్రక్రియ మార్చి 31, 2023 వరకు కొనసాగుతుందని, పెన్షనర్లు గమనించాలని ఎస్టీఓ రఫీ కోరారు.

## పోలీసుల వాహనాల తనిఖీ

గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త



గంగారం పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈమేరకు ఎస్ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రంలో రోడ్డుపై నిఘా పెట్టిన పోలీసలు కోమట్లగూడెం వెళ్లే రహదారిపై వాహనాలను తనిఖీ చేసారు. అదే విధంగా డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు కూడా చేపట్టారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు చూపని వాహనాలపై యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేందర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు వాటికి సరైన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని, హెల్మెట్ విధిగా ధరించాలని అన్నారు. ఈ తనిఖీలో సిబ్బంది శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులలో ఆంగ్లబోధన

## బడిలో పచ్చని వాతావరణం నెలకొల్పాలి

## 136బడులలో రంగులువేసే కార్యక్రమం పూర్తవుతుంది

## ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో ఆంగ్లబోధన ప్రవేశపెట్టనున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, కిచెన్‌షెడ్‌ను ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యాబోధన, ఆడుకునే ఆటల గురించి విద్యార్థులను అడిగారు. అదేవిధంగా రైతుపండించే వివిధ రకాల ఆహార పంటల గురించి విద్యార్థులను కొన్నిప్రశ్నలు అడిగారు. పట్టుదలతో చదివి ఉన్నతశిఖరాలు చేరుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా వారం వారం సందర్శనలో భాగంగా ఈ పాఠశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాకు 40కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో 176ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 136పాఠశాలలు ఎంపికచేయడం జరిగిందన్నారు. అందులో 68పాఠశాలలకు రంగులు వేయించడం మిగిలిన వాటికి త్వరలో పూర్తి చేయిస్తామన్నారు. వచ్చేవారానికి ఇంకో 20స్కూళ్లను ఎంపిక చేస్తామన్నారు. తరగతి గదులలో చిన్నచిన్న పగుళ్ల ఏర్పడ్డ వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రధానోపాధ్యాయుని, అధికారులకు సూచించారు. పాఠశాలలో చెట్లను నాటి పచ్చని వాతావరణాన్ని నెలకొల్పాలని ఉపాధ్యాయ సిబ్బందికి చెప్పారు. ప్రైవేటుపాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచడానికి త్వరలో తొలిమెట్టు కార్యక్రమం ద్వారా ఆంగ్లబోధన ప్రవేశపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ప్రతీ విద్యార్థిపై శ్రద్ధవహించాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జిల్లా విద్యాధికారి రాము, సైన్స్ అధికారి గౌసియాబేగం, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఎంపీవోసుధీర్‌కుమార్, సర్పంచ్‌పోగుల సారంగపాణి, ఉపసర్పంచ్ పొన్నరజిత, పంచాయతీ కార్యదర్శి అశ్విన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ క్రీడల్లో మెరుస్తున్న పరుగుల బుడ్డోడు

## రాష్ట్రస్థాయిలో అనేక పథకాలు కైవసం

## జాతీయ పథకానికి పరుగో పరుగు

## ప్రోత్సహిస్తే అంతర్జాతీయ పథకం సాధిస్తా





**భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
జాతీయ పరుగు పెందెం పోటీల్లో ముల్కనూర్ బుడ్డోడు సత్తా చాటుతున్నాడు. ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల నాగమణి సంతోష్ దంపతుల పరుగుల పుత్రుడే మాడుగుల ఆదిత్య చిన్న తనంలోనే గల్లీ పిల్లలతో పరుగుల పోటీల్లో గెలుపును గమనించిన ఆదిత్య తల్లిదండ్రులు జాతీయ పరుగు పందాల పోటీలలో పాల్గొనడానికి నాంది అయినది. పుత్రుడు పరుగు పందాల ఆసక్తిని తల్లిదండ్రులు గమనించి అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం పొంది ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. అండర్-10, 600 మీటర్ల పరుగు పందాల పోటీల్లో సబ్ జూనియర్ స్థాయిలో ఉట్నూర్ అదిలాబాద్ ఖమ్మం నిజామాబాద్ గోల్డ్ సాధించి సత్తా చాటాడు. అనంతరం అండర్ 14 రాష్ట్రస్థాయిలో మెదక్ గుంటూరు జిల్లాలో జరిగిన నేషనల్ సిల్వర్ మెడల్ సాధించి ఇటీవల హన్మకొండ జిల్లాలోని జవహార్ నెహ్రూ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. అస్సాంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాటి తెలంగాణ బిడ్డగా గోల్డ్ మెడల్ సాధించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో జరిగే అంతర్జాతీయ క్రీడలకు అర్హత సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

-కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో స్పేస్ స్కూల్ చిన్నారులు సందడి చేశారు. క్షేత్ర పర్యటనలో భాగంగా స్కూల్ టీచర్లు, చిన్నారులు కలెక్టరేట్ కార్యాలయంనకు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు చిన్నారులతో కలిసి మాట్లాడారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, చిన్న తనం నుండి విద్యార్థులు ఉత్తమ విలువలు, భావాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.



# మొదలైన పనులు.. హర్షం వ్యక్తంచేసిన ప్రజలు

## వార్త కథనానికి స్పందన..

**శాయంపేట, అక్టోబరు29, ప్రభాతవార్త:**
వార్త పత్రికలో "సగం పనులతో జనం అవస్థలు" అనే శీర్షికన శుక్రవారం ప్రచురిత మైన కథనానికి స్పందించిన కాంట్రాక్టర్, అధికారులు శనివారం పనులు మొదలు పెట్టారు. శాయంపేట నుంచి మాందారి పేట వెళ్లే రహదారి పనులు సగంలోనే నిలిపివేయడంతో "వార్త" జాతీయ పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి పూర్తిచేశారు. రోడ్డుపనులు పూర్తి కావడంతో మండల, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.




# రాహుల్‌గాంధీతో కలిసి అడుగులో అడుగేద్దాం : నాయిని

## జెండా ఊపి బస్సును ప్రారంభించిన నాయిని





**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
దేశాన్ని ఐక్యం చేసే మహాయజ్ఞంలో భాగంగా దేశ సమైఖ్యత, సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో పాదయాత్రకు ఈ రోజు హన్మకొండ అండ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి సుమారు మూడు వందల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగే రాహుల్‌గాంధీ భారత్‌జోడో పాదయాత్రలో పాల్గొనడానికి బస్సులో వెళ్లారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి భారత్‌జోడో యాత్రకు వెళ్తున్న బస్సులను కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్రలో పాల్గొనడానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల అద్యక్ష కార్యదర్శులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.

### రాహుల్‌గాంధీని కలిసి పాదయాత్రలో పాల్గొన్న నాయిని....

దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో పాదయాత్రలో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ జడ్చర్లలో హన్మకొండ, వరంగల్ జిల్లా కా ంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు ముందస్తు ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 29, ప్రభాతవార్త**
జిల్లాలో నవంబర్ 1 నుండి 4 వరకు నిర్వహించనున్న మొదటి రాష్ట్రస్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ క్రీడా పోటీలకు అన్ని ముందస్తు ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్‌లో క్రీడాపోటీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మొదటి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాలోని కురవి మండలంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నుండే శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ క్రీడలలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి 700 మంది బలురు, 650 మంది బాలికలు మన జిల్లాకు రానున్నారని, వీరితో పాటు ప్రిన్సిపల్, వారి కోచ్‌లు, అధికారులు ఉంటారని, వీరందరికి రవాణా సౌకర్యం, భోజన వసతి, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు అదేశించారు. ఈ పోటీలలో 22 ఈవెంట్లు/ క్రీడలు నిర్వహించనున్నారు. క్రీడాపోటీల ప్రాంగణంలో విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం, వైద్యశిభిరం ఏర్పాటుచేసి నిరంతరం వైద్యులు వారికి అందుబాటులో ఉండాలన్నారు. క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లన్నీ ఆదివారం సాయంత్రం లోగా పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రీజినల్ కోఆర్డినేటర్ ఏవి రాజ్యలక్ష్మి, డిటిడివో ఎర్రయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి బాలగాని అనిల్, జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్‌హై, కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. సరిత, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, కురవి తహశీల్దార్, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.